మానేరు **జనత**®

తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

14.2.2026 శనివారం Saturday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 296 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar


ఆసీస్‌కు షాకిచ్చిన జింబాబ్వే



07

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్



# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా

## 74 మునిసిపాలిటీలు, 4 కార్పొరేషన్లలో విజయబావుటా

24 మునిసిపాలిటీల్లో నెలకొన్న హంగ్

వీటిలోనూ అత్యధికం ఎంఐఎం, స్వతంత్రుల

మద్దతు, ఎక్స్ అఫీషియో ఓట్లతో కాంగ్రెస్‌కే దక్కే చాన్స్

17 చోట్ల బీఆర్ఎస్‌కు మెజారిటీ, బీజేపీకి 'సున్నా'

వడ్డేపల్లి మునిసిపాలిటీని దక్కించుకున్న ఫార్వర్డ్ బ్లాక్

నిజామాబాద్, కరీంనగర్, కొత్తగూడెం కార్పొరేషన్లలో హంగ్!

ఎంఐఎంతో కలిసి నిజామాబాద్, సీపీఐతో కలిసి కొత్తగూడెం

కార్పొరేషన్లను అధికార పార్టీ దక్కించుకునే అవకాశం

ఉత్తరం నుంచి దక్షిణ తెలంగాణ దాకా హస్తం హవా

రెండో స్థానంలో బీఆర్ఎస్.. పరిమితంగానే బీజేపీ ప్రభావం



### ఈ విజయం నా బాధ్యతను మరింత పెంచింది

రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పునరంకితమవుతాం

జెండా మోసిన కార్యకర్తలకే ఈ విజయం అంకితం

మునిసిపల్ ఎన్నికల్లో విజయంపై సీఎం రేవంత్‌రెడ్డి

2

అధికార ఆగడాలను ఎదుర్కొని

# బలం చాటాం

భవిష్యత్‌లో మరింత సమర్థంగా పనిచేస్తాం

బిఆర్ఎస్‌పై మాట్లాడిన వారి నోళ్లు మూయించాం

డబ్బు, మద్యంతో విజయం సాధించిన కాంగ్రెస్

సింగరేణిలో అక్రమాలను బయటపెట్టగలిగాం

750 వార్డులతో 30శాతానికి పైగా గెలిచాం

మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



3

మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడాడారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. అధికార పార్టీ సామ, దాన, భేద దండోపాయాలు ప్రయోగించినా ప్రజల మనసును గెలుచుకోలేకపోయింది. స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ బలపడింది



03

ఎక్కువ ఓట్లు.. సీట్లు సాధించుకోగలిగాం

కరీంనగర్, నిజామాబాద్ కైవసం చేసుకుంటున్నాం

ఫలితాలపై మీడియాతో రామచంద్రరావు

## టార్గెట్ ముఖ్యమంత్రి పదవే

### మంత్రి పదవి ఇవ్వకుంటే లక్ష్యం అదే:రాజగోపాల్

"చేస్తారా.. మంత్రిని చేయండి.. ఇచ్చిన మాటకు కట్టుబడి.. లేదంటే టార్గెట్ నేరుగా ముఖ్యమంత్రి పదవే"నంటూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.



3



రష్యా నుంచి 288 ఎస్-400

## క్షిపణుల కొనుగోలు

రూ.10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్

మరింత పటిష్టం కానున్న భారత్ రక్షణ రంగం

4

## ప్రధాని కార్యాలయం సేవాతీర్థ్ ప్రారంభం

'సేవాతీర్థ్'లోకి పీఎంవో

ప్రధాని కార్యాలయానికి కొత్త చిరునామా

'న్యూఢిల్లీ' ఏర్పడిన రోజే నాంది

కొత్త భవనాలను ప్రారంభించిన ప్రధాని

4



## ప్రజల విశ్వాసానికి ఈ ఫలితాలే నిదర్శనం

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంకా

116 మున్సిపాలిటీల్లో 83 స్థానాలను స్పష్టమైన ఆధిక్యం

గాంధీభవన్‌లో మీడియాతో భట్టి, జూపల్లి



3



## ముగిసిన తొలి విడత బడ్జెట్ సమావేశాలు

కేంద్ర మంత్రి హర్దీప్‌సింగ్ పురీ రాజీనామాకు విపక్షాల పట్టు

4

ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పురీ పేరు ఉన్న నేపథ్యంలో ఆయన తక్షణమే రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు శుక్రవారం కూడా పార్లమెంటులో హంగామా సృష్టించాయి.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా

హైదరాబాద్, ఫిబ్రవరి 13 : అధికార కాంగ్రెస్ పార్టీ మరోసారి సత్తా చాటింది. పంచాయతీ ఎన్నికల్లో సాధించిన విజయ పరంపరను కొనసాగిస్తూ.. మునిసిపల్ ఎన్నికల్లోనూ తిరుగులేని ఆధిపత్యం కనబరిచింది. రాష్ట్ర వ్యాప్తంగా 116 మునిసిపాలిటీలకు ఎన్నికలు జరిగితే.. 74 మునిసిపాలిటీల్లో విజయబావుటా ఎగరేసింది. ఇక ఏడు కార్పొరేషన్లకు ఎన్నికలు జరగగా.. నాలుగింటిని స్పష్టమైన మెజారిటీతో కైవసం చేసుకుంది. మరో మూడు కార్పొరేషన్లలో ఏ పార్టీకీ పూర్తి మెజారిటీ రాకపోవడంతో.. వాటిలోనూ రెండు చోట్ల మిత్రపక్షాలు, స్వతంత్రుల మద్దతుతో పాలకవర్గాలను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేసుకుంటోంది. ఇక ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ కేవలం 17 మునిసిపాలిటీల్లో మాత్రమే స్పష్టమైన మెజారిటీ సాధించింది. ఏడు కార్పొరేషన్లలో ఒక్క చోట కూడా చెప్పుకోదగ్గ సంఖ్యలో డివిజన్లను గెలవలేకపోయింది. కాగా, బీజేపీ ఒక్క మునిసిపాలిటీలో కూడా స్పష్టమైన మెజారిటీ సాధించలేకపోయింది. కార్పొరేషన్లలోనూ కరీంనగర్, నిజామాబాద్‌లో మెజారిటీ డివిజన్లను గెలుచుకుంది. ఈ రెండు చోట్ల పాలకవర్గాలను ఏర్పాటు చేయడానికి అవసరమైన మద్దతు కోసం ప్రయత్నిస్తోంది. అయితే నిజామాబాద్‌లో ఎంఐఎం, స్వతంత్రులతో కలిసి పాలక వర్గాన్ని ఏర్పాటు చేసేందుకు అధికార కాంగ్రెస్ ప్రయత్నిస్తోంవది. మహబూబ్‌నగర్, మంచిర్యాల, నల్లగొండ, రామగుండం కార్పొరేషన్లను హస్తం పార్టీ స్పష్టమైన మెజారిటీతో దక్కించుకోగా.. కొత్తగూడెం కార్పొరేషన్‌లో హంగ్ ఏర్పడింది. అక్కడ కాంగ్రెస్, సీపీఐ సమాన సంఖ్యలో డివిజన్లను గెలుచ్కున్నాయి. అయితే సీపీఐ ఇప్పటికీ అసెంబ్లీలో కాంగట్రెకు మిత్రపక్షంగా ఉన్నందున ఆ పార్టీతో కలిసి పాలకవర్గాన్ని ఏర్పాటు చేసేందుకు అధికార పార్టీ నేతలు పావులు కదుపుతున్నారు. మరోవైపు 24 మునిసిపాలిటీల్లోనూ ఏ పార్టీకీ పూర్తి మెజారిటీ రాకపోవడంతో హంగ్ ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీంతో ఈ మునిసిపాలిటీలను కూడా కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోంది. కాగా, మహబూబ్‌నగర్ జిల్లా వడ్డేపల్లి మునిసిపాలిటీని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ దక్కించుకుంది.

## ఉమ్మడి మెదక్ మినహా అన్ని జిల్లాల్లోనూ..

హైదరాబాద్ మినహా తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో మునిసిపల్ ఎన్నికలు జరగగా.. మెదక్ మినహా అన్ని జిల్లాల్లోనూ అత్యధిక మున్సిపాలిటీలను కాంగ్రెస్ దక్కించుకుంది. దాదాపు 63.79 శాతం మున్సిపాలిటీలను అధికార పార్టీ దక్కించుకుంటే.. కేవలం 14.65 శాతం మాత్రమే ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ దక్కించుకోగలిగింది. ఉమ్మడి మెదక్ జిల్లాలోనే మాత్రమే బీఆర్ఎస్ పట్టు నిలబెట్టుకోగలిగింది. ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సొంత నియోజకవర్గంలోని గజ్వేల్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియోజకవర్గంలోని సిరిసిల్ల మునిసిపాలిటీల్లో మెజారిటీ సాధించడం గులాబీ పార్టీకి ఊరటనిచ్చింది. కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లలో బీజేపీ గట్టి పోటీ ఇచ్చినా.. మునిసిపాలిటీల్లో మాత్రం నిలవలేకపోయింది.

## పక్కా వ్యూహంతో..

పార్టీ గుర్తుతో జరిగే ఎన్నికలు కావడంతో ఈ ఎన్నికలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. సీఎం, మంత్రులు పక్కా వ్యూహంతో ఈ ఎన్నికల్లో పని చేశారు. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా మంత్రులను ఇన్‌చార్జులుగా నియమించిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఆయా నియోజకవర్గాల్లోని మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యతను వారిపై పెట్టారు. ఎప్పటికప్పుడు జూమ్ ద్వారా, ప్రత్యక్షంగానూ సమావేశమై దిశానిర్దేశం చేశారు. అభ్యర్థుల ఎంపిక బాధ్యత తీసుకున్న మంత్రులు.. సాధ్యమైనంత మేరకు రెబల్ అభ్యర్థులు లేకుండా చూసుకున్నారు. ఎన్నికలు జరగని నియోజకవర్గాలకు



చెందిన ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలను సమన్వయకర్తలుగా నియమించడంతో పార్టీ యంత్రాంగం మొత్తం ఆయా మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో మకాం వేసి పని చేశారు. జనవరి 3 నుంచి సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటనలు, మంత్రులు, నేతల ప్రచారంతో క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. అన్నింటికి తోడు అధికార పార్టీ కావడమూ కాంగ్రెస్ పార్టీకి కలిసివచ్చింది. పట్టణాల అభివృద్ధి అధికార పార్టీతోనే సాధ్యమన్న ప్రచారాన్ని పార్టీ నేతలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారు. అనేక మునిసిపాలిటీల్లో కాంగ్రెస్ వ్యతిరేక ఓటు.. బీజేపీ, బీర్ఎస‌ల మధ్య చీలిపోవడంతో ఆ రెండు పార్టీలూ భారీగా నష్టపోయాయి.

## ఉత్తరం నుంచి దక్షిణం దాకా హస్తం హవా..

మునిసిపల్ ఎన్నికల్లో ఉత్తర తెలంగాణ, దక్షిణ తెలంగాణ అనే తేడా లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ఆధిపత్యం ప్రదర్శించింది. ఎన్నికలు జరిగిన మొత్తం వార్డుల్లో సగానికి పైగా కైవసం చేసుకుంది. ఉత్తర తెలంగాణలో ఆదిలాబాద్ నుంచి నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, సిరిసిల్ల కుమ్రం భీం, మంచిర్యాల, కామారెడ్డి, మెదక్, సిద్దిపేట భద్రాది, మహబూబాబాద్, వరంగల్ వరకు విస్తరించిన ఉత్తర భాగంలో కాంగ్రెస్ గట్టి పట్టు సాధించింది. పలు మునిసిపాలిటీల్లో ఆధిక్యాన్ని చాటుకోవడం ద్వారా పట్టణ ప్రజల ఆశీస్సులు తమకే ఉన్నాయని మరోసారి రుజువు చేసుకుంది. ఈ ప్రాంతంలో బీఆర్ఎస్ కొన్ని మునిసిపాలిటీల్లోనే ప్రభావం చూపింది. దక్షిణ తెలంగాణలో మిశ్రమ ఫలితాలు కనిపించినా.. ఇక్కడ కూడా కాంగ్రెస్ ఆధిపత్యం కొనసాగింది. నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం, వికారాబాద్, మహబూబ్‌నగర్, గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, ములుగు, నారాయణపేట వంటి జిల్లాల్లో కాంగ్రెస్ ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది. రంగారెడ్డి, మేడ్చల్ వంటి అర్బన్ ప్రాంతాల్లో మాత్రం అధికార పార్టీ కంటే బీఆర్ఎస్ ప్రాబల్యం చాటింది. బీజేపీ కొంత మేర పోటీ ఇచ్చింది. ఉత్తర తెలంగాణలో మొత్తం 1540 వార్డులకు ఎన్నికలు జరగగా.. కాంగ్రెస్ 820 గెలుచుకుంది. బీఆర్ఎస్ 430, బీజేపీ 170, ఎంఐఎం, ఇతరులు, స్వతంత్రులు కలిపి 120 వార్డులను గెలుపొందారు. ఇక దక్షిణ తెలంగాణలో మొత్తం 1313 వార్డులు ఉండగా.. కాంగ్రెస్ 677 వార్డుల్లో విజయం సాధించింది. బీఆర్ఎస్ 334, బీజేపీ 108, ఇతరులు, స్వంతంత్రులు కలిపి 194 వార్డులు దక్కించుకున్నారు.

# ఈ విజయం నా బాధ్యతను మరింత పెంచింది

## రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పునరంకితమవుతాం

## జెండా మోసిన కార్యకర్తలకే ఈ విజయం అంకితం

## మునిసిపల్ ఎన్నికల్లో విజయంపై సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 :** మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అఖండ విజయం లభించడంతో తన బాధ్యత మరింత పెరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రెండేళ్ల ప్రజా పాలన, పేద, మధ్య తరగతి ప్రజల కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సంపూర్ణ ఆమోదం తెలిపారని శుక్రవారం 'ఎక్స్' వేదికగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితమవుతూ భవిష్యత్తులో ప్రతి మునిసిపాలిటీ, కార్పొరేషన్‌ను గొప్పగా అభివృద్ధి చేసి, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. "రాష్ట్రంలోని 7 మునిసిపల్ కార్పొరేషన్లు, 116 మునిసిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అఖండ విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు. ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితం. పార్టీ పట్ల వారికున్న అనంతమైన అభిమానానికి నిదర్శనం. పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల దరి చేర్చిన ప్రతి కార్యకర్తకూ ఈ విజయాన్ని అంకితమిస్తున్నాం" అని సీఎం తెలిపారు.

### రేవంత్‌కు ప్రియాంక అభినందన

ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఢిల్లీలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ భేటీలో తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై చర్చ జరిగినట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపై ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేసినట్లు సమాచారం. సీఎం రేవంత్ ను ప్రియాంక ప్రత్యేక్యంగా అభినందించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారు కాబట్టే.. కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం కట్టబెట్టారని ప్రియాంక గాంధీకి తెలియజేశారు సీఎం రేవంత్.

# హంగ్ మున్సిపాలిటీల్లో హార్స్ ట్రేడింగ్

## అప్పుడే బేరసారాలు మొదలు

**హైదరాబాద్,ఫిబ్రవరి13 :** తెలంగాణ వ్యాప్తంగా 7 మున్సిపల్ కార్పొరేషన్‌లు,116 మున్సిపాలిటీ లకు బుధవారం ఎన్నికలు జరుగగా.. శుక్రవరాంఓట్ల లెక్కింపు పక్రియ కొనసాగుతోంది. మొత్తం 136 కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు జరుగుతోంది. మధ్యాహ్నం 3 గంటల వరకు వెల్లడి అయిన ఫలితాల ప్రకారం.. కాంగ్రెస్ పార్టీ 90కి పైగా మున్సిపాలిటీల్లో, బీఆర్ఎస్ 24 మున్సిపాలిటీల్లో విజయాలు సాధించాయి. అయితే పలు చోట్ల అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మధ్య గట్టిపోటీ నడుస్తోంది. ఏ పార్టీ మ్యాజిక్ ఫిగర్ అందుకోక కొన్నిచోట్ల హంగ్ ఏర్పడింది. దాంతో ఆయా మున్సిపాలిటీల్లో హార్స్ ట్రేడింగ్‌కు తెరలేచింది. మ్యాజిక్ ఫిగర్ కోసం అప్పుడే బేరసారాలు మొదలయ్యాయి. చైర్ పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో స్వతంత్రులు, ఎక్స్ అఫిషియో సభ్యులు కీలకం కానున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల వరకు మొత్తం 16 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. ప్రజలు హంగ్ తీర్పు ఇచ్చిన మున్సిపాలిటీల్లో పరకాల, అలంపూర్, నర్సాపూర్, జిన్నారం, కేసముద్రం, ఇస్నాపూర్, ఆసిఫాబాద్, జమ్మికుంట, జనగామ, కామారెడ్డి, అమరచింత, కోహీర్, దేవరకద్ర, ఆసిఫాబాద్, వేములవాడ, రాయికల్, జహీరాబాద్, మహబూబాబాద్, ఆలియాబాద్, బోధన్, గద్వాల, బెల్లంపల్లి, క్యాతనపల్లి మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇప్పటివరకు వెల్లడైన ఫలితాల ప్రకారం.. బీఆర్ఎస్ పార్టీ తన ఖాతాలో 24 మున్సిపాలిటీలు వేసుకుంది. సంగారెడ్డి జిల్లాలోని గడ్డపోతారం, ఇంద్రేశం, గుమ్మడిదల.. జోగులాంబ గద్వాల జిల్లాలోని అయిజ, మహబూబాద్ జిల్లాలోని తొర్రూరు, రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం, సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని ఎల్లంపేట మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇక అధికార కాంగ్రెస్ పార్టీ నేరేడు చర్ల, హుజూర్‌నగర్, హాలియా, కోదాడ, నందికొండ, చండూరు, భూత్పూర్, ధర్మపురి, భీంగల్, బిచ్కుంద, బాన్సువాడ, ఎల్లారెడ్డి, చొప్పదండి, సుల్తానాబాద్, మంథని, హుస్నాబాద్, మరిపెడ, డోర్నకల్, నారాయణఖేడ్, అశ్వారావుపేట, స్టేషన్ ఘన్‌పూర్, ఆందోలు-జోగిపేట, సదాశివపేట, హుజూరాబాద్, కొల్లాపూర్, మద్దూరు, పెబ్బేరు, స్టేషన్‌ఘన్‌పూర్, మధిర మున్సిపాలిటీల్లో గెలిచింది.

కాగా అనూహ్య రీతిలో వడ్డేపల్లి మున్సిపాలిటీని ఫార్వర్డ్ బ్లాక్ గెలుచుకుంది. ఇక ఇతర పార్టీలు ఏ మున్సిపాలిటీలోనూ అధికారానికి దరిదాపుల్లో లేవు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఎల్లంపేట మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. మున్సిపల్ పరిధిలోని 24 వార్డులకు గాను బీఆర్ఎస్ 12, కాంగ్రెస్ 8, బీజేపీ 4 స్థానాలను దక్కించుకుంది. బీఆర్ఎస్ కు చెందిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు విస్తృత ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు అవిరాళంగా కృషి చేశారు.

# నిజామాబాద్ కార్పోరేషన్‌పై బిజెపి పట్టు

## ఏడు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ 4 గెలుపు

**నిజామాబాద్,ఫిబ్రవరి13 :** తెలంగాణ వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ పక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకు ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. అత్యధిక మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ సత్తా చాటుతోంది. నిజామాబాద్ కార్పోరేషన్‌పై బిజెపి పట్టు సాధించింది.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనూ అధికార పార్టీ తన హవాను కొనసాగిస్తోంది. మొత్తం ఒక కార్పొరేషన్, 7 మున్సిపాలిటీలకు గానూ.. 4 మున్సిపాలిటీలను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. భీంగల్ మున్సిపాలిటీలో మొత్తం 12 సీట్లకు గాను కాంగ్రెస్ - 8,బీఆర్ఎస్ - 4 స్థానాలు గెలుచుకుంది. . బిచ్కుంద మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులు ఉండగా కాంగ్రెస్ - 8, బీఆర్ఎస్ - 2 స్థానాలు దక్కించుకుంది. ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో 12 స్థానాలకు గాను కాంగ్రెస్ - 10, బీఆర్ఎస్ - 1, ఇండిపెండెంట్ - 1 స్థానంలో గెలుపొందారు. బిచ్కుంద మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కువ వార్డులను సొంతం చేసుకున్నారు. బిచ్కుంద మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మొత్తం 12 వార్డులకు గానూ 10 వార్డుల్లో హస్తం పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. బీఆర్ఎస్ 2 వార్డులను మాత్రమే సొంతం చేసుకుంది.వార్డు 1: కాంగ్రెస్ - గోనె హన్మవ్వ,వార్డు 2: కాంగ్రెస్ - చిన్న మారుతి,వార్డు 3: కాంగ్రెస్ - కార్తీక ధర్పల్,వార్డు 4: బీఆర్ఎస్ - బొమ్మల అనితవార్డు 5: బీఆర్ఎస్ - శ్యామల,వార్డు 6: కాంగ్రెస్ - నౌషా నాయక్,వార్డు 7: కాంగ్రెస్ - ముజాహిద్,వార్డు 8: కాంగ్రెస్ - షేక్ గులాం సందానీ,వార్డు 9: కాంగ్రెస్ - ధర్పల్ గంగాధర్,వార్డు 10: కాంగ్రెస్ - మఠం మానస,వార్డు 11: కాంగ్రెస్ - భాగ్యలక్ష్మి,వార్డు 12: కాంగ్రెస్ - సీమ షెట్కర్ గెలుపొందారు.

# నేరేడుచర్లలో జనసేన బోణీ

## 14వ వార్డులో గెలుపొందిన ఆరూరి విజయలక్ష్మి

**సూర్యాపేట, ఫిబ్రవరి13 :** జనసేన పార్టీ తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ఖాతా తెరిచింది. సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో జనసేన అభ్యర్థి ఘన విజయం సాధించారు. 14వ వార్డులో జనసేన తరపున పోటీ చేసిన విజయలక్ష్మి ఆరూరి 60 ఓట్ల మెజారిటీతో విజయకేతనం ఎగుర వేసింది. ఈ గెలుపుపై ఇప్పటికే పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి రియాక్ట్ అయ్యారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. కాగా.. ఈ మున్సిపాలిటీలో మొత్తం 15 స్థానాలకు గానూ 9 వార్డుల్లో కాంగ్రెస్, 5 వార్డుల్లో బీఆర్ఎస్ గెలుపొందగా, ఒక వార్డును జనసేన దక్కించుకుంది. అయితే.. విజయలక్ష్మి గెలపుతో తెలంగాణలోని జనసేన కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. తెలంగాణలో ఇప్పటివరకు ప్రధాన పార్టీలు హోరాహోరీగా తలపడుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో కొత్త శక్తిగా ఎదగాలని చూస్తున్న జనసేనకు ఈ గెలుపు ప్రోత్సాహాన్ని ఇస్తోందని అభిమానులు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో గ్రామ, పట్టణ స్థాయిలో పార్టీ విస్తరణపై దృష్టి పెట్టే అవకాశాలు ఉంటాయా అనే అంశాన్ని జనసేన పార్టీ నిర్ణయించాలి.

# చిట్యాలలో ట్రాన్స్‌జెండర్ శ్వేత సుధాకర్ విజయం

**నల్లగొండ,ఫిబ్రవరి13 :** రాష్ట్రంలో రెండు కార్పోరేషన్‌లు, 116 మున్సిపాలిటీలకు ఇటీవల పోలింగ్ జరిగింది. ఇవాళ కౌంటింగ్ నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల ఫలితాల్లో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. నల్గొండ జిల్లాలోని చిట్యాల మున్సిపాలిటీలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన ఓ ట్రాన్స్‌జెండర్ విజయం సాధించారు. ట్రాన్స్‌జెండర్ శ్వేత సుధాకర్ చిట్యాల మున్సిపాలిటీలోని 1వ వార్డు నుంచి బరిలో దిగారు. ఎన్నికల ప్రచారంలో శ్వేత సుధాకర్ వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా సుధాకర్ ఇచ్చిన హామీలు ఓటర్లను ఆకట్టుకున్నాయి. దాంతో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను కాదని ఓటర్లు శ్వేత సుధాకర్‌ను గెలిపించుకున్నారు.

# కొత్తగూడెం కార్పోరేషన్‌లో కమ్యూనిస్టుల హవా

## అత్యధిక స్థానాలతో ముందంజలో సిపిఐ

## హంగ్ ఏర్పడడంతో క్యాంప్ రాజకీయాలు మొదలు

**భద్రాద్రికొత్తగూడెం, ఫిబ్రవరి13 :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కొత్తగా ఏర్పడిన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ వేదికగా ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని చాటుకోగా, కొత్తగూడెం కార్పొరేషన్‌లో మాత్రం సీపీఐ అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఇక్కడ ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో ఇప్పటికే క్యాంపు రాజకీయాలు వేడెక్కాయి. మొత్తం 60 డివిజన్లు ఉన్న కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐ మిత్రపక్షాలతో కలిసి 25 స్థానాల్లో విజయం సాధించి ముందంజలో ఉంది. అధికార కాంగ్రెస్ పార్టీ 21 డివిజన్లను కైవసం చేసుకోగా, బీఆర్ఎస్ 9 స్థానాల్లో గెలుపొంది కింగ్ మేకర్‌గా మారింది. బీజేపీ, సీపీఎం తలో స్థానాన్ని గెలుచుకోగా, ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. స్వతంత్రులలో ముగ్గురు ఇప్పటికే సీపీఐకి మద్దతు ప్రకటించే అవకాశం ఉండటంతో ఎర్రజెండా పీఠం ఎక్కే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. కార్పొరేషన్ పీఠాన్ని దక్కించుకోవడానికి సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశాయి. తమ అభ్యర్థులు చేజారిపోకుండా ఉండేందుకు సీపీఐ ఇప్పటికే క్యాంపు రాజకీయాలకు తెరలేపింది. మరోవైపు, బీఆర్ఎస్ గెలిచిన 9 స్థానాలు ఇక్కడ అత్యంత కీలకం కానున్నాయి. కాంగ్రెస్‌తో ఉన్న విభేదాల దృష్ట్యా బీఆర్ఎస్ శ్రేణులు సీపీఐకి మద్దతు ఇచ్చే దిశగా ఆలోచిస్తున్నట్లు సమాచారం. పాల్వంచ మున్సిపాలిటీని కొత్తగూడెంలో విలీనం చేసిన తర్వాత జరిగిన మొదటి ఎన్నికలు కావడంతో ఈ విజయం అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారింది. ఖమ్మం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని ఏడు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ వన్ సైడ్ విజయాలను నమోదు చేసింది. అయితే ఫలితాల వెల్లడి సమయంలో కొన్ని చోట్ల రీకౌంటింగ్ వివాదాలు తలెత్తాయి. ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గ పరిధిలోని ఏదులాపురం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ అభ్యర్థి కేవలం 3 ఓట్ల తేడాతో ఓడిపోవడంతో ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోయిన చోట రీకౌంటింగ్ నిర్వహిస్తూ, తమకు అవకాశం ఇవ్వడం లేదని బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి. వైరా, సత్తుపల్లి, కల్లూరులో కూడా ఇదే తరహా వివాదాలు కొనసాగుతున్నాయి.

# అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం

**భవిష్యత్‌లో మరింత సమర్థంగా పనిచేస్తాం**
**బిఆర్‌ఎస్‌పై మాట్లాడిన వారి నోళ్లు మూయించాం**
**డబ్బు, మద్యంతో విజయం సాధించిన కాంగ్రెస్**
**సింగరేణిలో అక్రమాలను బయటపెట్టగలిగాం**
**750 వార్డులతో 30శాతానికి పైగా గెలిచాం**
**మీడియాతో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**హైదరాబాద్,ఫిబ్రవరి13 :** మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. అధికార పార్టీ సామ, దాన, భేద దండోపాయాలు ప్రయోగించినా ప్రజల మనసును గెలుచుకోలేకపోయింది. స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారు. బీఆర్ఎస్‌పై ఏదేదో మాట్లాడిన వారి నోళ్లు మూత పడేలా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి అంత నమ్మకం ఉంటే పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలి. ప్రధాన ప్రతిపక్షంగా మేము సఫలమయ్యాం, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతున్నాం. అందుకే ప్రజల నుంచి మాకు మద్దతు లభిస్తోంది. ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఎన్నికల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది. అధికార పార్టీ 80-90శాతం గెలిస్తేనే గెలుపు అవుతుంది. స్థానిక ఎన్నికలు కాబట్టే స్థానికంగానే ప్రచారం చేశాం. పనితీరు బాగా ఉంటే ప్రజలు ఆదరిస్తారని కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికారులలు, అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ గెలిచిందే తప్ప నిజమైన విజయం కాదన్నారు. డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచిందని ఆరోపించారు. ప్రజల మనసు గెలుచుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. మా విజయంతో కాంగ్రెస్ నాయకుల నోళ్లు మూతపడ్డాయన్నారు. 2,581 మున్సిపల్ వార్డులలో ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ 750 వార్డులు గెలిచింది. ఈ ఎన్నికల్లో కూడా 30 శాతానికి పైగా సీట్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం 40 శాతానికి పైగా ఓటు బ్యాంకు సాధించామని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొంటామన్నారు. బీజేపీని నిలువరించేందుకు సింగరేణి ప్రాంతంలో సీపీఐతో కలిసి పోరాడామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ సింగరేణి గొంతు కోస్తున్నాయని మండిపడ్డారు. సింగరేణిలో జరిగిన అవినీతిని ఆధారాలతో బయటపెడితే బీజేపీ సీఎం రేవంత్ రెడ్డిని ఎందుకు కాపాడుతుందో తెలియడం లేదన్నారు.సింగరేణిలో జరుగుతున్న అరాచాకాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. సింగరేణిని కాపాడుకునేందుకు బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలన్నారు. హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల ఫలితాలు ఎలా ఉంటాయో వేచి చూడాలన్నారు. రేవంత్ రెడ్డికి గుణపాఠం చెప్పే రోజులు త్వరలోనే వస్తాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో సైనికుల్లా పోరాటం చేసిన బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, సోషల్ మీడియాలో అండగా నిలబడ్డ తమ్ముళ్లకు, చె÷-లలెలకు, ఓటేసిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తామని కేటీఆర్ తెలిపారు. దాదాపు 700-800 వార్డుల్లో గెలుస్తామని భావించాం. 15 మున్సిపాలిటీల్లో మేం స్పష్టంగా గెలిచాం. మరో 37 మున్సిపాలిటీల్లో మాకు మంచి ఫలితాలు వచ్చి.. హంగ్ పరిస్థితి ఉంది. మా కార్యకర్తలు వీరోచితంగా పోడారు. గద్వాలలో ఒక వార్డులో

నాలుగు సార్లు రీకౌంటింగ్ నిర్వహించారు. వర్ధన్నపేటలో పలుమార్లు రీకౌంటింగ్ చేయడంతో అక్కడ మా కార్యకర్తలు ధర్నా చేస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 2020లో మున్సిపల్ ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ 122, కాంగ్రెస్ 4, భాజపా, 2, ఎంఐఎం 2 చోట్ల గెలిచాయి. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 30శాతానికిపైగా వార్డులు గెలిచింది. మొత్తం మీద మంచి ఫలితాలు వచ్చినట్టు భావిస్తున్నాం. కొన్ని చోట్ల కాంగ్రెస్ పార్టీ అధికారులను అడ్డంపెట్టుకుని విజయం సాధించింది.. డబ్బు, మద్యం పంపిణీ చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడింది. అధికార పార్టీ ఎన్ని అక్రమాలు చేసినా.. ధైర్యంగా బీఆర్ఎస్‌కు ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు. సింగరేణి బొగ్గు కుంభకోణం బయటపెట్టిన తర్వాత కేతన్‌పల్లి మున్సిపాలిటీలో సీపీఐ కూడా మాతో కలిసి వచ్చింది. దీంతో అక్కడ విజయం సాధించాం. హంగ్ ఏర్పడిన చోట.. ఛైర్మన్ పీఠాలు కైవసానికి కాంగ్రెస్ అప్పుడే బేరసారాలు, కొనుగోళ్లు మొదలు పెట్టింది. కాంగ్రెస్, భాజపా రెండూ కుమ్మక్కయ్యాయి. సింగరేణిలో జరుగుతున్న అరాచకాలకు అడ్డుకట్ట వేయాలంటే సీపీఐ మాతో కలిసి రావాలి. కాంగ్రెస్, భాజపాను ఎండగట్టేందుకు కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐకి మద్దతిస్తాం. సీపీఐ నేత కూనంనేని సాంబశివరావుకు ఫోన్ చేసి ఇదే విషయం చెప్పా. కాంగ్రెస్, భాజపాను ఎదుర్కొనే శక్తి బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందని, కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ప్రజలు భావిస్తున్నారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తాం. కలిసొచ్చే తటస్థులను కలుపుకొని పోయేందుకు సిద్ధంగా ఉన్నాం అన్నారు.

# ప్రభుత్వంపై విశ్వాసం నింపిన ఫలితాలు

**75 శాతం స్థానాల్లో విజయం ఆషామాషీ కాదు**

**ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తాం: పిసిసి చీఫ్ మహేష్ కుమార్**



**నిజామాబాద్,ఫిబ్రవరి 13 :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించడం ద్వారా మరోమారు సత్తా చాటిందని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మెజారిటీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కాంగ్రెస్ గెలుపొందిన క్రమంలో పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. ఈ క్రమంలో శుక్రవారం నిజామాబాద్ పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరాయని.. అందుకే మున్సిపల్ ఎన్నికల్లో 75 శాతం స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుందని అన్నారు. మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించిన ప్రజలు మళ్ళీ ఈ ఎన్నికల్లోనూ గెలిపించారని..మంత్రులు, నేతలు, కార్యకర్తల కృషితో 75 శాతం మున్సిపల్ ఎన్నికల్లో గెలిచామని అన్నారు. ప్రతిపక్షం ఎన్ని విమర్శలు, వెటకారాలు మాట్లాడిన ప్రజలు కాంగ్రెస్ ని ఆదరించారని అన్నారు. బిజెపి, బిఆరెస్, ఇంకా అన్నీ పార్టీలు కలిసి కనీసం 25 శాతం కూడా గెలవలేదని ఎద్దేవా చేశారు మహేష్ కుమార్ గౌడ్. నిజమాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లో మత విద్వేషాలు రెచ్చగొట్టి బిజెపి, ఎంఐఎం పార్టీలు లబ్దిపొందాయని అన్నారు.సీఎం రేవంత్, మంత్రులు కలిసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలిస్తున్నామని అన్నారు. సన్నబియ్యం, ఉచిత బస్సు, కరెంట్ ప్రజలకు అందుతున్నాయని..వచ్చే జీహెచ్ఎంసి ఎన్నికల్లోనూ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో జరిగే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా గెలుస్తాంమని అన్నారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి రెండో సారి అధికారంలోకి వస్తామని..నిజమాబాద్ కార్పొరేషన్ లో 28 సీట్లు గెలుస్తామని ఆశించాం.. కానీ అలా జరగలేదని అన్నారు. ఎన్నికల్లో ఎంఐఎంకి దూరంగా ఉన్నామని.. అభివృద్ధి కోసం ఏదయినా కఠిన నిర్ణయం తీసుకుంటామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు .

# కొత్తగూడెంలో హంగ్ పరిస్థితి

**సిపిఐకి ఓపెన్‌గా మద్దతు తెలిపిన కెటిఆర్**

**హైదరాబాద్,ఫిబ్రవరి13 :** కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో హంగ్ ఏర్పడిన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆసక్తికర కామెంట్స్ చేశారు. కొత్తగూడెంలో మాతో కలిసొస్తె సీపీఐకి అన్ కండిషనల్ సపోర్ట్ చేస్తామని కేటీఆర్ ఓపెన్ ఆఫర్ ఇచ్చారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో మొత్తం 60 స్థానాలకు గానూ సీపీఐకి 22, కాంగ్‌స్‌కు 22, బీఆర్ఎస్‌కు 8, బీజేపీ, సీపీఎం పార్టీలకు చెరో స్థానం దక్కింది. మిగతా ఆరు చోట్ల ఇండిపెండెంట్లు విజయం సాధించారు. దీంతో అక్కడ హంగ్ ఏర్పడింది. ఇప్పుడు మేయర్ పదవి దక్కాలంటే సీపీఐకి ఇంకా 9 స్థానాలు అవసరం. ఎమ్మెల్యే కూనమనేని ఎక్స్ ఆఫీసియో ఓటుతో పాటు బీఆర్ఎస్ 8 ఓట్లు కలిస్తే కొత్తగూడెం మేయర్ పీఠం సీపీఐకి దక్కే అవకాశముంది. ఇవాళ సింగరేణిని కాంగ్రెస్, బీజేపీలు కలిసి దోచుకుంటున్నాయి. సింగరేణిలో దోపిడిని అడ్డుకోవడంలో మాతో కలిసొస్తే సీపీఐకి మద్దతిస్తామని కేటీఆర్ అన్నారు. ఇవాళ సింగరేణిలో దోపిడీ జరుగుతుంటే కేంద్రంలో ఉన్న బీజేపీ పట్టించుకోవట్లేదు. అంటే ఈ రెండు పార్టీలు కలిసే సింగరేణిని దోచుకుంటున్నాయి. సింగరేణిలో జరుగుతున్న స్కాంలు, దుర్మార్గాలకు అడ్డు కట్ట వేయాలంటే మేం సీపీఐతో కలిసొస్తామని కూనమనేనికి ఓపెన్ ఆఫర్ ఇచ్చామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.

# టార్గెట్ ముఖ్యమంత్రి పదవే

**మంత్రి పదవి ఇవ్వకుంటే లక్ష్యం అదే:రాజగోపాల్**



**యాదాద్రి, ఫిబ్రవరి 13 :** "చేస్తారా.. మంత్రిని చేయండి.. ఇచ్చిన మాటకు కట్టుబడి.. లేదంటే టార్గెట్ నేరుగా ముఖ్యమంత్రి పదవే"నంటూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో మునిసిపల్ ఎన్నికల విజయోత్సవ ర్యాలీలో మాట్లాడారు. రాబోయే రోజుల్లో తప్పకుండా మంత్రి పదవి వస్తుందని, ప్రజల ఆశీర్వాదంతో వచ్చే పదవి తనకోసం కాదని, ప్రజల కోసమేనన్నారు. 'దేనికైనా రోజులు వస్తాయి.. తెలంగాణపై జెండా ఎగురవేద్దాం.. మీ అభిమానానికి, ప్రేమకు జన్మజన్మలకు రుణపడి ఉంటా" అని ఆయన వ్యాఖ్యానించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ బలపడింది

**ఫలితాలపై మీడియాతో రామచంద్రరావు**

**హైదరాబాద్,ఫిబ్రవరి13 :** మున్సిపల్ ఎన్నికల్లో భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించామని పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. గణనీయంగా ఓట్లు సాధించామని, పలుచోట్ల సీట్లు గెలిచామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల్లో 250 వార్డుల్లో గెలిచాం. సింగిల్ లార్జెస్ట్ పార్టీగా 6 మున్సిపాలిటీల్లో భాజపా నిలిచింది. కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లు కైవసం చేసుకో బోతున్నాం. నారాయణపేట, ఆదిలాబాద్, రాయికల్‌లో మా పార్టీ అభ్యర్థులే ఛైర్మన్లు అవుతారు. ఎక్స్ అఫిషియో, స్వతంత్రుల మద్దతుతో ఛైర్మన్ పదవులు దక్కించుకుంటాం అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు భాజపా ఆశించిన మేరకే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఫలితాలు ఆశాజనకంగా రాలేదు. మొత్తం వార్డులు, డివిజన్లు కలిపి 350 సీట్లు గెలుస్తున్నాం. త్రిముఖ పోరులో భాజపాకు కొంత నష్టం వాటిల్లింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో ఒక డివిజన్, అశ్వారావుపేటలో ఒక వార్డు గెలిచాం. కాంగ్రెస్‌కు అనుకున్న ఫలితాలు రాలేదు.. అనేక చోట్ల హాంగ్ వచ్చింది. తెలంగాణ ప్రజలు మంచి తీర్పు ఇచ్చారు. భాజపాను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లీస్ కలిసి పని చేశాయి. అందుకే బీఆర్ఎస్ ఇన్ని సీట్లు గెలవగలిగింది. హాంగ్ వచ్చిన చోట భాజపా ఎవ్వరికీ మద్దతు ఇవ్వదు. హైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో భాజపా బలంగా ఉంది. తెలంగాణ ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారు. కచ్చితంగా అధికారంలోకి వస్తాం. మేం ఎవ్వరికీ మద్దతు ఇవ్వం. కానీ మాకు ఎవరైనా మద్దతు ఇస్తామంటే తీసుకుంటాం అని రామచందర్‌రావు తెలిపారు. భవిష్యత్ ఎన్నికల్లో మరింతగా ఉత్సాహంతో పనిచేస్తామని అన్నారు.

# హైదరాబాద్‌పైనా కాషాయ జెండా ఎగరేస్తాం: బండి



**కరీంనగర్,ఫిబ్రవరి13 :** వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో హైదరాబాద్‌పై కాషాయ జెండా ఎగరవేస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఓవైసీ కళ్లలో ఆనందం కోసమే జీహెచ్ఎంసీని ముక్కల చేశారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి పాలిట అదే మరణ శాసనం కాబోతోందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీ 30 డివిజన్లను కైవసం చేసుకుంది. దీనిపై కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. తెలంగాణలో తొలిసారి కరీంనగర్ కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగరేశామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్‌తో సంసారం చేస్తూ బీఆర్ఎస్‌కు కన్ను కొడుతున్న ఎంఐఎంను ప్రజలు చెంప చెళ్లుమన్పించారని చెప్పారు. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా కరీంనగర్‌ను అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకత

**మున్సిపల్ ఫలితాలే ఇందుకు నిదర్శన్ం**

**ఫలితాలపై హరీష్ రావు వ్యాఖ్య**



**హైదరాబాద్,ఫిబ్రవరి13 :** ముఖ్యమంత్రి, మంత్రులు సహా యావత్ ప్రభుత్వ యంత్రాంగం ఒక్కటై కొట్లాడినా మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపును అడ్డుకోలేకపోయారని పార్టీ నేత హరీస్ రావు అన్నారు. అధికార దుర్వినియోగం, డబ్బు రాజకీయాలు, బెదిరింపులు అన్నింటినీ తట్టుకుని గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం కాంగ్రెస్ అప్రజాస్వామిక పాలనకు చెంపపెట్టు అని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దాదాపు 700 పైగా వార్డుల్లో బీఆర్ఎస్ గెలుపు సాధించడం యాదృచ్ఛికం కాదన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వంపై రోజురోజుకూ పెరుగుతున్న ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శనం అని పేర్కొన్నారు. పల్లె, పట్టణం తేడా లేకుండా రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి మందగించింది. ఎన్నికల హామీలు గాలిలో కలిసిపోయాయి. సంక్షేమ పథకాలు అటకెక్కాయి. అందువల్లనే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకి ఓటు అనే కొరడాతో ప్రజలు బుద్ధి చెప్పారు. కాంగ్రెస్‌ను గద్దె దించే శక్తి ఒక్క బీఆర్ఎస్ కు మాత్రమే ఉందని, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని మొన్న పంచాయితీ ఫలితాలు, నేడు మున్సిపల్ ఫలితాలు కుండబద్దలు కొట్టి చెప్పాయన్నారు. అధికార పక్షం దౌర్జన్యాలను ఎదుర్కొని, ప్రతిపక్షంలో ఉంటూ సాధించిన ఈ ఫలితాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయి. పాలన గాలికి వదిలి.. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయకుండా కాలం గడుపుతున్న రేవంత్ సర్కారు భరతం పడుతూనే ఉంటం. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ÷ఫైల్యాలను ఎండగడుతూనే ఉంటం. ప్రజల ఆశీస్సులతో తెలంగాణలో గులాబీ జెండా ఎగురేసేందుకు నిర్విరామ పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలు, దౌర్జన్యాలకు ఎదురొడ్డి కార్పొరేటర్లు, కౌన్సిలర్లుగా గెలిచి సత్తా చాటిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సైనికులందరికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజల విశ్వాసానాకి ఈ ఫలితాలే నిదర్శనం

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంకా**

**116 మున్సిపాలిటీల్లో 83 స్థానాలను స్పష్టమైన ఆధిక్యం**

**గాంధీభవన్‌లో మీడియాతో భట్టి, జూపల్లి**



**హైదరాబాద్,ఫిబ్రవరి13 :** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించిందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 116 మున్సిపాలిటీల్లో 83 స్థానాలను స్పష్టమైన ఆధిక్యతతో కాంగ్రెస్ గెలిచిందని స్పష్టం చేశారు. ఓట్లు వేసి విజయం వైపు నడిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను విశ్వసించి రాష్ట్ర ప్రజలు గెలిపించారన్నారు. ప్రతిపక్ష పార్టీలు గాలి కబుర్లు, కట్టు కథలు ఎన్ని చెప్పినా ప్రజలు తమవైపే నిలిచారన్నారు. ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్లు ప్రచారం చేశారని ఆగ్రహించారు భట్టి. ప్రజలు అన్ని అంశాలు గమనించారు కాబట్టే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి విజయం అందించారని చెప్పుకొచ్చారు. గెలుపుతో తమపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. 16 మున్సిపాలిటీల్లో 83 స్థానాలను కాంగ్రెస్ గెలిచిందని.. స్వతంత్ర అభ్యర్థులు సైతం కాంగ్రెస్ వైపే వస్తున్నారని చెప్పారు. హస్తం పార్టీకే వారంతా మద్దుతు ఇస్తున్నట్లు తెలిపారు. సంపూర్ణ సమాచారం ప్రకారం 90 నుంచి 94 స్థానాలు గెలువబోతున్నట్లు జోస్యం చెప్పారు. రెండు, మూడు దశాబ్దాల్లో భారీ మెజారిటీ రావడం ఇదే మొదటిసారని చెప్పుకొచ్చారు. 5 కార్పొరేషన్లలోనూ గెలిచామని.. రెండు కార్పొరేషన్లలో హంగ్ ఏర్పడిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవుపలికారు. మీడియాలో కనపడేందుకు మాత్రమే బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌పై నమ్మకంతో మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పుకొచ్చారు. ఎన్నికలు ఏవైనా విజయం కాంగ్రెస్‌దేనని మరోసారి రుజువైందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వ పనితీరుకు ఈ ఫలితాలే నిదర్శనమని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పుకొచ్చారు. తమ పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. ఇది కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమష్టి విజయమన్నారు. ప్రతిపక్షాల విమర్శలను ప్రజలు పట్టించుకోవడం లేదని చెప్పుకొచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ ప్రజలు ఇదే తీర్పును ఇవ్వబోతున్నారని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యధిక మున్సిపల్ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుందని తెలిపారు. కొల్లాపూర్ మున్సిపాలిటీలో 19 స్థానాలకు 16 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుందని మంత్రి జూపల్లి పేర్కొన్నారు.

# సంగారెడ్డి, సదాశివపేటలో కాంగ్రెస్ హవా

**విజయంపై జగ్గారెడ్డి హర్షం**

**సంగారెడ్డి,ఫిబ్రవరి13 :** సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సంగారెడ్డి మున్సిపాలిటీలో మొత్తం 38 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 22 వార్డుల్లో విజయం సాధించింది. అలాగే బీఆర్ఎస్ 10, బీజేపీ 2 స్థానాల్లో గెలవగా.. ఇతరులు 4 వార్డుల్లో గెలిచారు. దీంతో ఛైర్మన్ పదవి కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లింది. సదాశివపేటలో మొత్తం 26 వార్డుల్లో కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 8 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఒక్కో స్థానం దక్కించుకున్నారు.ఈ విజయంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి, ఘనమైన విజయాన్ని అందించిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. 'పార్టీ అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు' అని పేర్కొన్నారు. అలాగే 'నేను ఇచ్చిన హామీ మేరకు సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాను' అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో ఈ రెండు మున్సిపాలిటీలను సమగ్రంగా అభివృద్ధి చేస్తానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హామీ ఇచ్చారు. కాగా.. ఈ రెండు మున్సిపాలిటీల్లో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటా ప్రచారం చేసి అభ్యర్థుల విజయానికి కీలక పాత్ర పోషించారు. బీఆర్ఎస్ నేతలు విస్తృతంగా ప్రచారం చేసినప్పటికీ కాంగ్రెస్ పైచేయి సాధించింది.

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
శనివారం 14 ఫిబ్రవరి 2026


# కాశ్మీర్‌తో కలిపి భారత్ మ్యాప్

## పాక్ గగ్గోలుతో తొలగించిన అమెరికా

**ఇస్లామాబాద్ :** భారత్‌తో ట్రేడ్‌డీల్‌కు అంగీకారం కుదిరిన వేళ.. అమెరికా వాణిజ్య ప్రతినిధి భారత్ మ్యాప్ ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీనిపై పాకిస్థాన్ గగ్గోలు పెట్టింది. చివరకు అగ్రరాజ్య అధికారులకు నచ్చజెప్పి ఆ మ్యాప్‌ను తొలగింపజేశారు. కశ్మీర్‌లోని కొంత భాగాన్ని పాకిస్థాన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించింది. కశ్మీర్‌ను జీవనాడిగా చెప్తూ.. ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది. ఇలాంటి సమయంలో దాయాది పేర్కొంటున్నట్టుగా కాకుండా.. భారత్ మ్యాప్ ఉన్నది ఉన్నట్టుగా అమెరికా షేర్ చేసింది. దీన్నిచూసి తట్టుకోలేకపోయిన పాకిస్థాన్.. అమెరికా అధికారులను ఒప్పించి, దాన్ని తొలగించాలని ప్రాధేయపడటంతో వారు దానిని తొలగించారు. మ్యాప్ షేర్ చేయగానే తాము వెంటనే అగ్రరాజ్య అధికారులను సంప్రదించామని పాక్ విదేశాంగశాఖ ప్రతినిధి తాహిర్ అంద్రాబి వెల్లడించడమే ఇందుకు నిదర్శనం. కాగా.. కశ్మీర్ విషయంలో భారత్ తన వైఖరిని బలంగా వినిపిస్తోంది. ఎప్పటికీ కశ్మీర్ భారత భూభాగమేనని తేల్చిచెప్పింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ లేకుండా జమ్మూకశ్మీర్ అసంపూర్ణమని గతంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌కు పీవోకే విదేశీ భూభాగం అవుతుందే తప్ప మరొకటి కాదని అన్నారు.

# చీనాబ్ నదిపై సావల్‌కోట్ ప్రాజెక్టు

## వివరాలు కోరిన పాక్ విదేశాంగ ప్రతినిధి

**ఇస్లామాబాద్ :** కశ్మీర్‌లో చీనాబ్ నదిపై భారత్ నిర్మించనున్న సావల్‌కోట్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని పాకిస్థాన్ కోరింది. ఈ మేరకు భారత్‌కు లేఖ రాసినట్లు ఆ దేశ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి తాహిర్ వెల్లడించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సావల్‌కోట్ ప్రాజెక్టు అంశాన్ని ఇది వరకే ఇండస్ వాటర్ కమిషనర్ల స్థాయిలో చర్చించినట్లు తెలిపారు. ఇదే అంశంపై గతేడాది జులైలో పాక్ ఇండస్ వాటర్ కమిషనర్ భారత్‌కు లేఖ రాసినట్లు చెప్పిన ఆయన.. తాజాగా మరోసారి లేఖ రాశారని అన్నారు.'ఫిబ్రవరి 11న పాక్ ఇండస్ వాటర్ కమిషనర్, భారత్ ఇండస్ వాటర్ కమిషనర్‌కు లేఖ రాశారు. సింధు జలాల ఒప్పందం 1960 అనుసరించి సావల్‌కోట్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని లేఖలో కోరారు.' అని తాహిర్ మీడియాకు వివరించారు. గతేడాది ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాక్‌పై భారత్ చర్యలకు ఉపక్రమించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే సింధు నదీ జలాల ఒప్పందం అమలును నిలిపివేసింది. చీనాబ్ నదిపై సావల్‌కోట్ జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మించాలనే ప్రతిపాదన 1980ల నుంచే ఉంది. దీనిపై పాకిస్థాన్ అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో దాదాపు 40 ఏళ్లుగా పక్కన పెట్టాల్సి వచ్చింది. అయితే, సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేయడం.. దీంతో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఎటువంటి అడ్డంకులు లేకపోవడంతో ప్రభుత్వం దీనిపై దృష్టి సారించింది. 1856 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు నిర్మాణానికి దాదాపు రూ.22 వేల కోట్లు ఖర్చు కానున్నట్లు అంచనా. రెండు దశల్లో దీన్ని నిర్మించనున్నారు.

# 19 నుంచి శుభముహూర్త కాలం

## ఎప్రిల్ 29 వరకు ఉంటాయంటున్న పండితులు

**కాకినాడ :** ధనుర్మాసం.. మౌఢ్యమితో శుభ ముహూర్తాలు లేక ఇంతకాలు వివాహాలు, ఇతర శుభకార్యాల జరగలేదు. ముహూర్తాలు లేక వివాహాలు నిలిచి పోయిన వారికి ఇది శుభవార్తే. ఈ నెల 19వ తేదీ నుంచి వరుస ముహూర్తాలతో పెళ్లి సందడి ప్రారంభం కానుంది. నాలుగు నెలల పాటు వరుస ముహూర్తాలతో వివాహ వేదికలు కళకళ లాడనున్నాయి. మౌఢ్యమి రోజుల్లో పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు చేసుకుంటే శుభ ప్రథంగా ఉండదని పండితులు చెప్పారు. దీంతో ఆయా దినాల్లో ఆయా కార్యాలు జరగలేదు. ఈక్రమంలో మే వరకు అన్ని రకాల శుభకార్యాలకు అనుకూల మైన రోజులు ఉన్నట్లు పండితులు చెపుతున్నారు. ఫిబ్రవరి 19 నుంచి ఏప్రిల్ 29 వరుకు ముహూర్తాలు ఉన్నట్లు పండితులు ప్రకటించారు.మౌఢ్యమి కారణంగానే డిసెంబరు నుంచి శుభ ముహూర్తాలు లేవు. ఈ కారణంగా వివాహాలు, ఇతర శుభకార్యాలు నిలిచిపోయాయి. ఈ సంవత్సరం ఎక్కువ ముహూర్తాలు ఉన్నందున వివాహాలు కూడా ఎక్కువగా జరిగే అవకాశం ఉంది. దీంతో అటు వస్త్ర, బంగారం వ్యాపారాలు కళకళ లాడనున్నాయి.

# శివరాత్రి 15 ఆదివారమే

## తేల్చి చెప్పిన పండితులు

**శ్రీశైలం :** పరమ శివుడి పవిత్రమైన పర్వదినం మహా శివరాత్రి. మహా శివరాత్రి రోజు ఉపవాసంతో జాగారం చేస్తే ఎంతో పుణ్యంగా భావిస్తారు హిందూవులు. ఈ ఏడాది పండుగ ఏ రోజు వచ్చింది.. 15వ తేదీనా.. 16వ తేదీనా.. ఆదివారమా.. సోమవారమా అనే సందేహం చాలా మందిలో వ్యక్తం అవుతుంది. అందరూ 15వ తేదీనే మహారాత్రి అంటున్నా.. కొందరు మాత్రం 16వ తేదీ కదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. హిందూ మతంలో అత్యంత పవిత్ర పండుగల్లో ఒకటి అయిన మహాశివరాత్రి ఫిబ్రవరి 15వ తేదీ నాడు జరుపుకోవాలని పండితులు నిర్ణయించారు. చతుర్దశి తిథి ప్రారంభం: ఫిబ్రవరి 15 సాయంత్రం 5:04 గంటలకు ప్రారంభమై, తిథి ముగింపు: ఫిబ్రవరి 16 సాయంత్రం 5:34 గంటల వరకు ఉంటుంది. నిషిత కాల ముహూర్తం : ఫిబ్రవరి 15 12:09 నుండి 1:01 ఉంటుంది. హిందూ పండుగలను సాధారణంగా ఉదయ తిథి ..సూర్యోదయం.. ఆధారంగా జరుపుకున్నప్పటికీ, నిషిత కాలంలో చతుర్దశి వచ్చే రోజున మహాశివరాత్రిని జరుపుకుంటారు. ఈ నియమం ఆధారంగా, మహాశివరాత్రిని ఫిబ్రవరి 15న జరుపుకుంటారు. మహాశివరాత్రి రోజు అభిషేకం చేసేందుకు శుభ ముహూర్త సమయాలు మహాశివరాత్రి రోజు రాత్రి శివుని పూజకు అత్యంత పవిత్రమైన సమయం నిషిత కాలం అని పండితులు సూచిస్తున్నారు.

# సాగరమాల ద్వారా మత్స్యకారులను న్యాయం

## పోర్టుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం

## అసెంబ్లీలో మంత్రి అచ్చన్నాయుడు వెల్లడి

**అమరావతి :** జువలదిన్నె, మచిలీపట్నం వంటి ఫిషింగ్ హర్బర్‌ల నిర్మాణాలు తుది దశలో ఉన్నాయని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వివరించారు. పనులు లేని సమయంలో రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచి పని కల్పించామన్నారు. విశాఖపట్నం హర్బర్ చాలా దారణంగా తయారైందని అన్నారు. విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో అధునాతన పనులు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. సాగరమాల కార్యక్రమం ద్వారా మత్స్యకారులను న్యాయం చేస్తామన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో మూడోరోజు ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గంలో మినీ జెట్టి నిర్మాణంపై పంచకర్ల రమేశ్ బాబు ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానం ఇచ్చారు. కాకినాడ ఫిషింగ్ హర్బర్‌ను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ముత్యాలమ్మపాలెం జెట్టి నిర్మాణానికి సరైనదని ప్రభుత్వం రిపోర్టు కూడా ఇచ్చిందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అలాగే.. పెన్షన్లకు సంబంధించి అసెంబ్లీలో ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పలు ప్రశ్నలు సంధించారు. 2024 తర్వాత పలువురికి వితంతు పెన్షన్లు రావడం లేదని ప్రశ్నించారు. ధర్మరాజు అడిగిన ప్రశ్నకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జవాబిచ్చారు. త్వరలోనే వితంతు పెన్షన్‌లు ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పుకొచ్చారు. ఇప్పటికే ఈ పెన్షన్లకు సంబంధించి సీఎం చంద్రబాబుతో చర్చించామని, త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# ప్రధాని కార్యాలయం సేవాతీర్థ్ ప్రారంభం

**'సేవాతీర్థ్'లోకి పీఎంవో**

**ప్రధాని కార్యాలయానికి కొత్త చిరునామా**

**'న్యూఢిల్లీ' ఏర్పడిన రోజే నాంది**

**కొత్త భవనాలను ప్రారంభించిన ప్రధాని**





**న్యూఢిల్లీ:** ప్రధాన మంత్రి నూతన కార్యాలయ భవనం సేవా తీర్థ్‌ను శుక్రవారం ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇక నూతన కార్యాలయంలో తొలి రోజున ప్రధాని ఓ కొత్త సంక్షేమ పథకాన్ని ప్రారంభించారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సాయం అందించేందుకు పీఎం-రాహత్ పేరిట ఈ పథకాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు తొలి గంటలో వైద్య సాయం అందడం అత్యవసరం. ఈ సమయాన్ని గోల్డెన్ అవర్‌గా పిలుస్తారు. ఈ సమయంలో వైద్యం అందితే ప్రాణాపాయం చాలా వరకూ తగ్గిపోతుంది. ఇంతటి కీలక సమయంలో నిధుల కొరత కారణంగా వైద్యసేవల్లో జాప్యం జరగకూడదన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. పీఎం రాహత్ పథకంలో రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల మేర తక్షణ వైద్య సాయం అందుతుంది. కాబట్టి, ఆసుపత్రి వర్గాలు వెంటనే వైద్యం ప్రారంభించాల్సి ఉంటుంది. తమ వద్ద తగిన సౌకర్యాలు లేకపోతే ఆసుపత్రి యాజమాన్యం స్వయంగా అంబులెన్స్‌లో మరో ఆసుపత్రికి పంపించాలి. బాధితుడు డిశ్చార్జ్ అయ్యాక ఆసుపత్రి యాజమాన్యాలు సంబంధిత ప్యాకేజీల మేరకు బిల్లులను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇక గ్రామీణ మహిళల స్వావలంబన కోసం గతంలో ప్రారంభించిన లఖ్‌పతీ దీదీ పథకాన్ని కేంద్రం మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నిశ్చయించింది. గ్రామీణ మహిళలు ఏటా సగటున రూ.లక్ష ఆదాయం సంపాదించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ దిశగా మహిళలకు పలు రంగాల్లో కేంద్రం శిక్షణ ఇస్తోంది. ఈ పథకం కింద ఇప్పటికే సుమారు 3 కోట్ల మంది మహిళలు తమ కుటుంబ సగటు ఆదాయాన్ని రూ.లక్షకు పెంచుకోగలిగారు. నిర్దేశిత సమయానికంటే ముందే ప్రభుత్వం ఈ లక్ష్యాన్ని చేరుకుంది. ఈ నేపథ్యంలో లఖ్‌పతీ దీదీల సంఖ్యను 2029 మార్చ్ నాటికి తొమ్మిది కోట్లకు చేర్చేలా కొత్త లక్ష్యాన్ని ప్రధాని నిర్దేశిరచారు. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

# రష్యా నుంచి 288 ఎస్-400 క్షిపణుల కొనుగోలు

## రూ.10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్

## మరింత పటిష్టం కానున్న భారత్ రక్షణ రంగం



**న్యూఢిల్లీ :** భారత రక్షణరంగ పటిష్టత దిశగా మరో కీలక ముందడుగు పడింది. రష్యా నుంచి 288 ఎస్-400 క్షిపణుల కొనుగోలుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో డిఫన్స్ అక్విజిషన్ కౌన్సిల్ సుమారు రూ.10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో జరిగే ఈ కొనుగోళ్లలో 120 స్వల్ప శ్రేణి క్షిపణలు, 168 సుదీర్ఘ శ్రేణి క్షిపణలు ఉన్నాయి. ఇప్పటికే కాంట్రాక్ట్ జరిగిన మరో రెండు ఎస్-400 వ్యవస్థలు ఈ ఏడాది జూన్, నవంబర్‌లో భారత్‌కు అందనున్నాయి. ఆపరేషన్ సిందూర్' సమయంలో ఉపయోగించిన క్షిపణుల నిల్వలను పునరుద్ధరించడం, వాయి రక్షణ సామర్థ్యాన్ని పెంచుకోవడం తాజా కొనుగోళ్ల ముఖ్య ఉద్దేశంగా డిఫెన్స్ వర్గాలు తెలిపాయి. ఇదేవిధంగా చైనా, పాకిస్థాన్ సరిహద్దుల వద్ద భారత వాయు రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, 400 కిలోమీటర్ల పరిధిలో వైమానిక ముప్పును సమర్థవంతంగా ఎస్-400 వ్యవస్థ అడ్డుకుంటుందని పేర్కొన్నాయి. పాకిస్థాన్‌తో గత ఏడాది తలెత్తిన ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎస్-400 వ్యవస్థ శత్రువుల వెన్నులో చలిపుట్టించింది. 314 కిలోమీటర్ల దూరంలోని పాక్ యుద్ధ విమానాన్ని కుప్పకూల్చింది. ఆదంపూర్, భుజ్ సెక్టార్లలో ఈ వ్యవస్థను మోహరించడంతో పాక్ గత్యంతరం లేని పరిస్థితుల్లో తమ యుద్ధ విమానాలను ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్ సరిహద్దులకు తరలించాల్సి వచ్చింది. ప్రస్తుతం కొనుగోలు చేయనున్న 400 కి.మీ, 200 కి.మీ, 150 కి.మీ, 40 కిలోమీటర్ల శ్రేణి క్షిపణులు శత్రువుల విమానాలు, డ్రోన్ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టగలవు.

# బంగ్లా ఎన్నికల్లో ఢాకా నుంచి హిందూ అభ్యర్థి ఘన విజయం



**ఢాకా:** బంగ్లాదేశ్ పార్లమెంటు ఎన్నికల్లో తారిఖ్ రెహ్మాన్ సారథ్యంలోని బంగ్లాదేశ్ నేషలిస్టు పార్టీ అఖండ విజయం సాధించింది. 299 పార్లమెంటు స్థానాలకు గాను 212 స్థానాల్లో గెలుపు సాధించింది. బీఎన్‌పీ నేత తారిఖ్ అన్వర్ ప్రధానమంత్రిగా కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. బీఎన్‌పీ నుంచి హిందూ అభ్యర్థిగా ఢాకా-3 నుంచి పోటీ చేసిన గయేశ్వర్ చంద్ర రాయ్ ఈ ఎన్నికల్లో తన సమీప జమాతే-ఇ-ఇస్లామీ అభ్యర్థి మహమ్మద్ షహినూర్ ఇస్లాంపై విజయం సాధించారు. చంద్ర రాయ్ 98,785 ఓట్లు గెలుచుకోగా, ఇస్లాంకు 82,232 ఓట్లు వచ్చాయి. ఇటీవల బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై అమానుష దాడులు, హత్యల పరంపర ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో చంద్ర రాయ్ గెలుపు ప్రాధాన్యతను సంతరించుకుంది.

### ఎవరీ గయేశ్వర్ చంద్రరాయ్?

గయేశ్వర్ చంద్రరాయ్ 1951 నవంబర్ 1న ఢాకాలోని కెరానిగంజ్‌లో జన్మించారు. 1990 దశకంలో బీఎన్‌పీ ప్రభుత్వంలో పర్యావరణం, అడవులు, మత్స్యశాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. బీఎన్‌పీతో కుటుంబ సంబంధాలు కూడా ఉన్నాయి. ఆయన కుమారుడు అమితవ్ రాయ్.. బీఎన్‌పీ నేత నితాయ్ రాయ్ చౌదరి కుమార్తె నిపుణ్ రాయ్ చౌదరిని వివాహం చేసుకున్నారు.


### యూనస్ పాలనకు తెర

కాగా, బంగ్లాదేశ్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 150 మంది సభ్యుల సంఖ్యాబలం ఉండాలి. తాజా ఫలితాల్లో 212 స్థానాల్లో విజయం సాధించినట్టు బీఎన్‌పీ ప్రకటించింది. జమాతే-ఇ-ఇస్లామీ 70 సీట్లకే పరమితమై ఓటమిని అంగీకరించింది. మొహమ్మద్ యూనస్ నేతృత్వంలోని 18 నెలల తాత్కాలిక ప్రభుత్వాన్ని తెరపడి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు కానుండటంతో ఇటీవల కాలంలో దెబ్బతిన్న భారత్-బంగ్లా మైత్రీ సంబంధాలు తిరిగి పట్టాలమీదకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ముగిసిన బడ్జెట్ తొలి విడత సమావేశాలు

## కేంద్ర మంత్రి హర్దీప్‌సింగ్ పురీ రాజీనామాకు విపక్షాల పట్టు

**న్యూఢిల్లీ :** ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పురీ పేరు ఉన్న నేపథ్యంలో ఆయన తక్షణమే రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు శుక్రవారం కూడా పార్లమెంటులో హంగామా సృష్టించాయి. భారత-అమెరికా వాణిజ్య ఒప్పందం తదితర అంశాలపైనా నిరసన వ్యక్తంచేశాయి. దరిమిలా పార్లమెంటు ఉభయ సభలూ వాయిదా పడ్డాయి. దీంతో తొలి విడత బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. జనవరి 28న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయసభలనుద్దేశించి చేసిన ప్రసంగంతో ప్రారంభమైన మొదటి విడత సమావేశాలు.. లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగం, కేంద్ర బడ్జెట్‌పై పూర్తి స్థాయి చర్చ జరుగకుండానే అత్యంత గందరగోళ పరిస్థితుల్లో ముగియడం గమనార్హం.



రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసే తీర్మానంపై ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఈ నెల 2న లోక్‌సభలో మాట్లాడుతూ.. 2020 నాటి లద్దాఖ్ సంక్షోభంపై ఆర్మీ మాజీ చీఫ్ నరవణె రాసిన అప్రచురిత పుస్తకంలోని అంశాలను చదివేందుకు ప్రయత్నించగా.. అధికార పక్షం అడ్డుకుంది. సభ కార్యకలాపాలు స్తంభించాయి. లోక్‌సభలో గందరగోళ పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని ప్రసంగించకుండానే రాష్ట్రపతికి ధన్యవాద తీర్మానాన్ని మూజువాణి ఓటుతో ఆమోదిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో మాత్రం ప్రధాని ప్రసంగించారు. ఆ తర్వాత భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడం.. ప్రధానితో ఫోన్లో చర్చించిన దరిమిలా.. ఈ ఒప్పందం దేశ రైతులకు వ్యతిరేకమని.. మోదీ భారతమాతను అమ్మేశారని రాహుల్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. దీనిపై ఆయన దేశవ్యాప్త ఉద్యమానికి సిద్ధమవుతున్నారు. మలివిడత బడ్జెట్ సమావేశాలు మార్చి 9న ప్రారంభం అవుతాయి.

మానేరు
జనత
తెలుగు దినపత్రిక
ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
శనివారం 14 ఫిబ్రవరి 2026





# ఆసీస్‌కు షాకిచ్చిన జింబాబ్వే

## 23 పరుగుల తేడాతో విజయం

టీ20 వరల్డ్‌కప్‌లో సంచలన విజయం నమోదైంది. పటిష్ఠమైన ఆస్ట్రేలియాకు పసికూన జింబాబ్వే షాకిచ్చింది. కొలంబో వేదికగా శుక్రవారం ఆసీస్‌తో జరిగిన మ్యాచ్‌లో జింబాబ్వే 23 పరుగుల తేడాతో విజయం సాధించి సరికొత్త చరిత్ర సృష్టించింది. 170 పరుగుల ఛేదనలో ఆసీస్ 19.3 ఓవర్లలో 146 పరుగులకే పరిమితమైంది. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజర్బానీ 4, బ్రాడ్ ఇవాన్స్ 3, మసకజ్జా, ర్యాన్ బ్లర్ తలో వికెట్ దక్కించుకున్నారు. 170 పరుగుల ఛేదనలో కంగారూలకు పవర్? ప్లేలోనే కోలుకోలేని దెబ్బ తగిలింది. జింబాబ్వే బౌలర్ల దాటికి ఆసీస్ బ్యాటర్లు నిలవలేకపోయారు. రెండో ఓవర్ తొలి బంతికే జోష్ ఇంగ్లిష్ (8 పరుగులు)ను ముజర్బానీ ఔట్ చేసి జింబాబ్వేకు తొలి బ్రేక్ ఇచ్చాడు. అనంతరం స్వల్ప వ్యధిలోనే కామెరూన్ గ్రీన్ (0), టిమ్ డేవిడ్ (0), ట్రావిస్ హెడ్ (17 పరుగులు) పెవిలియన్‌కు చేరారు. దీంతో 4.3 ఓవర్లకే ఆసీస్ 29- 4తో నిలిచింది. ఇలా పవర్ ప్లేలోనే పీకల్లోతు కష్టాల్లో మునిగిన ఆసీస్?ను గ్లెన్ మ్యాక్స్‌వెల్ (31 పరుగులు), మ్యాట్ రెన్‌షా (65 పరుగులు, 44 బంతుల్లో) ఆదుకున్నారు. ఈ ఇద్దరూ ఇంకో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడుతూ స్కోర్ బోర్డును నడిపించారు. ఐదో వికెట్‌కు 75 పరుగులు జోడించారు. క్రీజులో మ్యాక్సీ- రెన్‌షా ఉండడంతో ఆసీస్ విజయంపై అనుమానాల్లేవ్. కానీ 15వ ఓవర్లో ర్యాన్ బర్ల్ జింబాబ్వేకు బ్రేక్ ఇచ్చాడు. అతడు క్రీజులో కుదురుకున్న మ్యాక్స్‌వెల్‌ను ఔట్ చేశాడు. ఆ తర్వతి ఓవర్లోనే కొత్త బ్యాటర్ మార్కస్ స్టొయినిస్ (6)ను మసకజ్జా పెవిలియన్ చేర్చాడు. దీంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. జింబాబ్వే విజయంపై ఆశలు చిగురించాయి. కానీ క్రీజులో రెన్?షా ఉండడంతో అటు ఆసీస్ కాస్త ధైర్యంగానే ఉంది. అయితే కంగారూలపై పైచేయి సాధించేందుకు జింబాబ్వేకు ఎంతో సమయం పట్టలేదు. పట్టువీడకుండా పోరాడిన జింబాబ్వే చివర్లోనూ వరుస వికెట్లు కూల్చి సంచలన విజయం నమోదు చేసింది. ఆసీస్ చివరి ఆరు వికెట్లను 40 పరుగులు వ్యవధిలోనే కోల్పోయింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లకు 169 పరుగులు చేసింది. బ్రియాన్ బెనెట్ (64 పరుగులులి) హాఫ్ సెంచరీతో రాణించగా, మరుమాని (35 పరుగులు), ర్యాన్ బ్లర్ (35 పరుగులు), సికిందర్ రజా (25 పరుగులు) ఆకట్టుకున్నారు. ఆసీస్ బౌలర్లలో స్టొనియిస్, గ్రీన్ చెరో 1 వికెట్ పడగొట్టారు. టీ20 వరల్డ్?కప్?లో ఆసీస్‌కు షాకివ్వడం జింబాబ్వేకు ఇది రెండోసారి కావడం విశేషం. ఇప్పటిదాకా పొట్టికప్పులో ఆసీస్‌తో రెండుసార్లు తలపడగా రెండుసార్లూ జింబాబ్వే నే నెగ్గింది. ఇంతకుముందు 2007 వరల్డ్?కప్?లో కంగారూ జట్టుపై జింబాబ్వే నెగ్గింది. అలా టీ20 ప్రపంచకప్?లో ఆస్ట్రేలియాపై 100 శాతం స్ట్రైక్? రేట్?తో విజయాలు సాధించిన ఏకైక టీమ్?గా జింబాబ్వే రికార్డ్ సృష్టించింది. కాగా, ఈ మ్యాచ్?లో ముజర్బాని 4 వికెట్లు తీసి విజయంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో అతడు టీ20ల్లో 100 వికెట్ల మైలురాయి అందుకున్నాడు. ఈ క్రమంలోనే అంతర్జాతీయ టీ20ల్లో 100 వికెట్లు పూర్తి చేసిన మూడో బౌలర్?గా ఘనత సాధించాడు.

# 15న భారత్, పాక్ మ్యాచ్







టీ20 ప్రపంచ కప్ 2026 లో అత్యంత ఆసక్తికరమైన మ్యాచ్ దగ్గర పడుతోంది. కొన్ని రోజుల కిందటి వరకు భారత్, పాకిస్తాన్ లీగ్ మ్యాచ్ జరుగుతుందా లేదా అని అంతా టెన్షన్ పడ్డారు. కానీ పాక్ ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో పాక్ జట్టు భారత్‌తో మ్యాచ్ ఆడేందుకే చెప్పింది. ఫిబ్రవరి 15న కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో భారత్, పాకిస్తాన్ జట్లు తలపడేందుకు సిద్ధమవుతున్నాయి. ఇది గ్రూప్-ఎ లో జరుగుతున్న లీగ్ మ్యాచ్, కానీ ఫైనల్ మ్యాచ్ కంటే దాయాది జట్ల పోరు తక్కువ కాదు. ఈసారి టీ20 ప్రపంచ కప్‌ను భారత్, శ్రీలంక నిర్వహిస్తున్నాయి. భద్రత, రాజకీయ కారణాల వల్ల పాకిస్తాన్ మ్యాచ్‌లన్నీ శ్రీలంకలో నిర్వహించేందుకు షెడ్యూల్ చేశారు. ఈ పరిస్థితిలో, భారత జట్టు తన మొదటి రెండు మ్యాచ్‌లను భారత్ వేదికగా ఆడింది. కానీ పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడేందుకు టీమిండియా జట్టు శ్రీలంకకు వెళుతుంది. రెండు మ్యాచ్ లలో నెగ్గిన భారత్ ఆదివారం తమ మూడో మ్యాచులో పాక్‌తో తలపడుతుంది. ప్రస్తుత టీ20 వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో భారత జట్టు అద్భుతమైన ఫామ్‌లో కనిపిస్తోంది. గెలిచిన రెండు మ్యాచ్‌లలో జట్టు కొన్ని లోపాలు కనిపించినా, తక్కువ సమయంలోనే వాటిని అధిగమించి ప్రత్యర్థి జట్లపై విజయాలు సాధించింది. బ్యాటింగ్‌లో దూకుడు, బౌలింగ్ అటాక్‌తో భారత్‌కు విజయాలు వస్తున్నాయి. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని జట్టు కప్పును నిలబెట్టుకునేలా కనిపిస్తోంది. ఫాస్ట్ బౌలింగ్‌లో జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ ప్రభావం చూపుతారు. మరోవైపు పాకిస్తాన్ జట్టు కూడా కప్పు కొట్టాలని భావిస్తోంది. పాక్ జట్టు కూడా టోర్నీలో 2 మ్యాచ్‌లు గెలిచింది. కొత్త నాయకత్వంలో జట్టు సంయమనం, దూకుడు మధ్య బ్యాలెన్స్ చూపించింది. షాహీన్ అఫ్రిది, నసీమ్ షా ఫాస్ట్ బౌలింగ్ ప్రత్యర్థి జట్టుకు ఛాలెంజ్ విసురుతాయి. దాంతో ఆదివారం జరగనున్న భారత్, పాక్ మ్యాచ్ పై ఆసక్తి పెరుగుతోంది. కొలంబో పిచ్ సాధారణంగా స్పిన్నర్లకు అనుకూలం. కనుక మిడిల్ ఓవర్లలో స్పిన్నర్ల పాత్ర చాలా ముఖ్యం. ఒత్తిడిని తట్టుకుని మిడిల్ ఓవర్లు ఆడిన జట్టు విజయం సాధించవచ్చు. ప్రపంచ కప్‌లో భారత్ పైచేయి సాధించిందని గణాంకాలు చెబుతున్నాయి.

అయితే, పాకిస్తాన్ కూడా అంచనాలు లేకుండా బరిలోకి దిగి సంచనాలు చేస్తుందని తెలిసిందే. గ్రూప్ స్టేజీ నుంచి సూపర్ 8కు వెళ్లే జట్లు కూడా ఇవే. అయితే ఆ మ్యాచ్ నెగ్గిన టీం దాదాపుగా సూపర్-8 బెర్త్ కన్ఫామ్ చేసుకుంటుంది. భారత్, పాక్ జట్లు ఫిబ్రవరి 15న తలపడతాయి. టాస్ సాయంత్రం 6:30 గంటలకు వేయనుండగా, రాత్రి 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుంది. క్రికెట్ ప్రేమికులు ఈ మెగా మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్, జియో హాట్‌స్టార్‌లో లైవ్ చూడవచ్చు.

# రోహిత్ రికార్డు సమం చేసిన ఇషాన్




టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా కుర్రాడు ఇషాన్ కిషన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో ఈ వికెట్ కీపర్ బ్యాటర్ సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. స్టేడియం నలుమూలలా సిక్సర్లు, ఫోర్లతో విరుచుకుపడుతూ నమీబియా బౌలర్లకు చుక్కలు చూపించాడు. కేవలం 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్కును అందుకున్న ఇషాన్, ఓవరాల్‌గా 24 బంతుల్లో 61 పరుగులు చేసి భారత్‌కు భారీ స్కోరు అందించడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో హైలైట్ ఏదైనా ఉందంటే అది పవర్‌ప్లే చివరి ఓవరే. నమీబియా బౌలర్ జేజే స్మిత్ వేసిన ఆ ఓవర్‌లో ఇషాన్ కిషన్ పూనకం వచ్చినట్లు ఆడాడు. మొదటి బంతి డాట్ అయినప్పటికీ, ఆ తర్వాత వరుసగా నాలుగు బంతులను సిక్సర్లుగా మలిచాడు. చివరి బంతికి ఫోర్ కొట్టి మొత్తం ఆ ఓవర్‌లో 28 పరుగులు పిండుకున్నాడు. దీనితో టీ20 ప్రపంచకప్‌లో ఒకే ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో భారతీయ బ్యాటర్‌గా రోహిత్ శర్మ (2024 వరల్డ్ కప్) రికార్డును ఇషాన్ సమం చేశాడు. ఈ జాబితాలో 36 పరుగులతో యువరాజ్ సింగ్ (2007) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇషాన్ కిషన్ ఈ మ్యాచ్‌లో 250 పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేయడం విశేషం. కేవలం 20 బంతుల్లోనే 50 పరుగులు పూర్తి చేసుకున్న అతను, మొత్తం ఇన్నింగ్స్‌లో 6 ఫోర్లు, 5 కళ్లు చెదిరే సిక్సర్లు బాదాడు. ఓపెనర్‌గా వచ్చి పవర్‌ప్లేలోనే జట్టు స్కోరును వందకు చేరువ చేయడం వల్ల భారత్‌కు తిరుగులేని ఆధిపత్యం లభించింది. పవర్‌ప్లేను ఎలా వాడుకోవాలో ఇషాన్ తన ఇన్నింగ్స్ ద్వారా మరోసారి ప్రపంచానికి చాటి చెప్పాడు. నిజానికి ఇషాన్ కిషన్ గత కొంతకాలంగా జట్టుకు దూరంగా ఉన్నాడు. క్రమశిక్షణ చర్యలు, ఫామ్ లేమి వంటి కారణాలతో సెలెక్టర్లు అతడిని పక్కన పెట్టారు. అయితే పట్టువదలని విక్రమార్కుడిలా దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారించి మళ్లీ నేషనల్ టీంలోకి వచ్చాడు. న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో సెంచరీ బాది ఫామ్‌లోకి వచ్చిన ఇషాన్, ఇప్పుడు వరల్డ్ కప్ వంటి మెగా టోర్నీలో సత్తా చాటడం విశేషం. టీమిండియా టాప్ ఆర్డర్‌లో ఇలాంటి అగ్రెసివ్ బ్యాటర్ ఉండటం జట్టుకు కొండంత బలాన్నిస్తోంది. సూపర్ 8 దిశగా సాగుతున్న భారత్‌కు ఇషాన్ ఫామ్ చాలా ముఖ్యం. నమీబియా వంటి చిన్న జట్లపైనే కాకుండా పెద్ద జట్లపై కూడా ఇలాగే ఆడితే భారత్ రెండోసారి టీ20 కప్ గెలవడం పెద్ద కష్టమేమీ కాదు. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో యంగ్ ఇండియా పవర్‌ఫుల్‌గా కనిపిస్తోంది. ముఖ్యంగా ఇషాన్ లాంటి ఆటగాళ్లు క్లిక్ అయితే ప్రత్యర్థి ఎవరైనా సరే వణకాల్సిందే.

# రాజస్థాన్ రాయల్స్ కొత్త సారథిగా రియాన్ పరాగ్?!




రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ ఒక సంచలన నిర్ణయానికి సిద్ధమైంది. యువ ఆల్ రౌండర్ రియాన్ పరాగ్ జట్టు కొత్త కెప్టెన్‌గా నేడు అనగా ఫిబ్రవరి 13 సాయంత్రం నాటికి అధికారికంగా ఎంపిక కానున్నారు. యశస్వి జైస్వాల్, రవీంద్ర జడేజా వంటి హేమాహేమీల పేర్లు పరిశీలనలో ఉన్నప్పటికీ, జట్టు మేనేజ్‌మెంట్ పరాగ్ వైపు మొగ్గు చూపడం విశేషం. 2019లో ఐపీఎల్‌లోకి అడుగుపెట్టినప్పటి నుండి రాజస్థాన్ రాయల్స్‌తోనే ఉన్న రియాన్ పరాగ్‌పై ఫ్రాంచైజీకి ఉన్న నమ్మకం మరోసారి నిరూపితమైంది. రాజస్థాన్ రాయల్స్ థింక్ ట్యాంక్ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకుంది. కెప్టెన్సీ రేసులో స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, అనుభవజ్ఞుడైన రవీంద్ర జడేజా పేర్లు వినిపించినా.. ఫ్రాంచైజీతో పరాగ్‌కు ఉన్న సుదీర్ఘ అనుబంధం అతనికి ప్లస్ అయ్యింది. 2025 సీజన్ వేలానికి ముందు == పరాగ్‌ను ఏకంగా రూ.14 కోట్లకు రిటైన్ చేసుకుంది.గత సీజన్‌లో సంజు సామ్‌సన్ గాయపడినప్పుడు పరాగ్ స్టాండ్-ఇన్ కెప్టెన్‌గా వ్యవహరించడం ఒక ముందస్తు సూచనగా నిలిచింది. స్వయంగా సామ్‌సన్ కూడా భవిష్యత్తు నాయకత్వం గురించి గతంలోనే స్పష్టతనిచ్చారు. "నేను ఎప్పటికీ కెప్టెన్‌గా ఉండలేను, భవిష్యత్తు కోసం ఎవరైనా సిద్ధం కావాలి. రియాన్ పరాగ్ జట్టును నడిపించగలడని మేము నమ్ముతున్నాము" అని సామ్‌సన్ 2025లో పేర్కొన్నారు. రియాన్ పరాగ్ కెరీర్‌లో 2024 సీజన్ ఒక మైలురాయిగా నిలిచింది. 16 మ్యాచ్‌ల్లో 52.09 సగటుతో, 149.22 స్ట్రైక్ రేట్‌తో 573 పరుగులు సాధించాడు. ఐపీఎల్‌లో అతని అద్భుత ఫామ్ కారణంగా అదే ఏడాది టీమ్ ఇండియా తరపున టీ20, వన్డేల్లో అరంగేట్రం చేసే అవకాశం దక్కింది. రాజస్థాన్ రాయల్స్ జట్టుకు నాయకత్వం వహించనున్న అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా రియాన్ పరాగ్ రికార్డు సృష్టించబోతున్నాడు. 2008లో దివంగత షేన్ వార్న్ సారథ్యంలో మొదటి ఐపీఎల్ టైటిల్ గెలిచిన తర్వాత, మళ్లీ ట్రోఫీని ముద్దాడని రాయల్స్.. పరాగ్ నేతృత్వంలో ఆ నిరీక్షణకు ముగింపు పలకాలని ఆశిస్తోంది. గత సీజన్‌లో సంజు సామ్‌సన్ గాయపడినప్పుడు పరాగ్ స్టాండ్-ఇన్ కెప్టెన్‌గా వ్యవహరించడం ఒక ముందస్తు సూచనగా నిలిచింది. స్వయంగా సామ్‌సన్ కూడా భవిష్యత్తు నాయకత్వం గురించి గతంలోనే స్పష్టతనిచ్చారు. "నేను ఎప్పటికీ కెప్టెన్‌గా ఉండలేను, భవిష్యత్తు కోసం ఎవరైనా సిద్ధం కావాలి. రియాన్ పరాగ్ జట్టును నడిపించగలడని మేము నమ్ముతున్నాము" అని సామ్‌సన్ 2025లో పేర్కొన్నారు. రియాన్ పరాగ్ కెరీర్‌లో 2024 సీజన్ ఒక మైలురాయిగా నిలిచింది. 16 మ్యాచ్‌ల్లో 52.09 సగటుతో, 149.22 స్ట్రైక్ రేట్‌తో 573 పరుగులు సాధించాడు. ఐపీఎల్‌లో అతని అద్భుత ఫామ్ కారణంగా అదే ఏడాది టీమ్ ఇండియా తరపున టీ20, వన్డేల్లో అరంగేట్రం చేసే అవకాశం దక్కింది. రాజస్థాన్ రాయల్స్ జట్టుకు నాయకత్వం వహించనున్న అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా రియాన్ పరాగ్ రికార్డు సృష్టించబోతున్నాడు. 2008లో దివంగత షేన్ వార్న్ సారథ్యంలో మొదటి ఐపీఎల్ టైటిల్ గెలిచిన తర్వాత, మళ్లీ ట్రోఫీని ముద్దాడని రాయల్స్.. పరాగ్ నేతృత్వంలో ఆ నిరీక్షణకు ముగింపు పలకాలని ఆశిస్తోంది.

# ఆస్ట్రేలియా వీధుల్లో కూర్చున్న పాకిస్తాన్ హాకీ జట్టు!




పాకిస్తాన్‌కి చెందిన హాకీ జట్టు ఆస్ట్రేలియాలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తోంది. హోటల్ బిల్లు చెల్లించలేక దీనమైన పరిస్థితుల్లో వీధుల్లో జట్టు కూర్చోవలసి వచ్చింది. ప్రో లీగ్ రెండవ లెగ్ సందర్భంగా ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. జట్టు దగ్గర తగినంత డబ్బు లేకపోవడం కారణంగా.. టీంకు టీమే వీధుల్లో కూర్చోవాల్సిన పరిస్థితి ఎదురయింది. అయితే వారు అక్కడ అటు ఇటు తిరుగుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కొన్ని వర్గాల సమాచారం ప్రకారం.. పాకిస్తాన్ హాకీ జట్టుకు సంబంధించిన వారంతా ఫోర్ స్టార్ హోటల్లో బస.. అయితే పాకిస్తాన్ హాకీ జట్టుకు సంబంధించిన అధికారులు, పాకిస్తాన్ స్పోర్ట్స్ బోర్డ్ హోటల్ కోసం ప్రత్యేకమైన అడ్వాన్స్ ను చెల్లించినట్లు కూడా హాకీ జట్టుకు పేర్కొంది. అయితే, జట్టులో ఉన్న సభ్యులందరూ కాన్‌బెర్రా చేరుకున్న తర్వాత.. హోటల్ రిసెప్షన్ లో వారికి కేటాయించిన రూముల సమాచారాన్ని అడగ్గా...హోటల్ అధికారులు పాకిస్తాన్ ప్రభుత్వం ఎలాంటి బుకింగ్ చేయలేదని.. అలాగే అడ్వాన్స్ చెల్లించలేదని స్పష్టం చేశారు.. దీంతో వెంటనే అక్కడే ఉన్న పాకిస్తాన్ హాకీ జట్టు ప్రధాన కోచ్ తాహిర్ జమాన్ పాకిస్తాన్ అధికారులను సంప్రదించేందుకు ప్రయత్నించాడు. కానీ నిధుల కోరత కారణంగా.. గంటలు గడిచిన వారు పాకిస్థాన్ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు పొందలేకపోయారు.. ఎంతో దూరం ప్రయాణం చేసి వచ్చిన పాకిస్తాన్ హాకీ జట్టుకు విశ్రాంతి లేకపోవడం, తినడానికి తిండి లేకపోవడం, ఉండడానికి చోటు లేకపోవడం వంటి సమస్యలు వచ్చాయి. అంతేకాకుండా వారు అక్కడి నుంచి ఓ చిన్న హోటల్‌కి వెళ్లారు.. అక్కడ ఒక్క గదిలోనే దాదాపు ముగ్గురు నుంచి నలుగురు ప్లేయర్స్ ఉండాల్సి వచ్చిందని సమాచారం. ఆ మరుసటి రోజు వారి దగ్గర డబ్బులు లేకపోవడంతో మైదానానికి తిరిగి రావాల్సి వచ్చిందని తెలుస్తోంది. అక్కడ ఆస్ట్రేలియా చేతిలో 2-3 తేడాతో ఓడిపోయారు.. పాకిస్తాన్ హాకీ జట్టు అన్ని విధాల సంక్షోభంలో ఉన్న సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియా తో పాటు జర్మనీ వంటి అగ్ర జట్ల కంటే ఈ జట్టు నిరంతరం వెనకబడుతూ వస్తోంది. ఇప్పటికే ఈ జట్టు రోలీ గుల్లో ఆరు మ్యాచ్లో ఓడిపోయిన సంగతి తెలిసిందే.. కానీ కాన్‌బెర్రాలో జరిగిన సంఘటన ఆట కంటే ప్రభుత్వ వైఫల్యమే ఎక్కువగా కనిపిస్తోంది. హాకీ జట్టుకు సంబంధించిన అందరూ ప్లేయర్స్ అవమానాన్ని ఎదుర్కోవడం ఇదే మొదటిసారి కాదు. అర్జెంటీనాలో జరిగిన ప్రో లీగ్ సమయంలో కూడా వీరు అనేక సమస్యలను

మానేరు జనత
తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in


# మెగాస్టార్ మనవళ్లకు నామకరణం

## శివరామ్, అన్వీరదేవిగా వెల్డించిన చిరు

మెగాస్టార్ చిరంజీవి ఇంట మరోసారి పండగ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. ఇటీవల తనయుడు రామ్ చరణ్ ఉపాసన దంపతులు కవల పిల్లలకు జన్మనివ్వగా.. ఈ పిల్లలకు నామకరణ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుక అనంతరం మెగాస్టార్ చిరంజీవి స్వయంగా తన మనవడు, మనవరాలి పేర్లను సోషల్ మీడియా వేదికగా ప్రకటిస్తూ ఆ పేర్ల వెనుక ఉన్న లోతైన అర్థాన్ని అభిమానులతో పంచుకున్నారు. మెగా కవలలకు శివరామ్ కొణిదెల, అన్వీర దేవి కొణిదెల అనే పేర్లను ఖరారు చేసినట్లు ఆయన వెల్లడించారు. మనువడికి పెట్టిన 'శివ రామ్' అనే పేరు రెండు గొప్ప వ్యక్తిత్వాల కలయిక అని చిరంజీవి వివరించారు. తన అసలు పేరు శివ శంకర వరప్రసాద్‌లోని 'శివ' అనే పదం అంతర్గత శక్తికి, ఆధ్యాత్మికతకు ప్రతీక అయితే, రామ్ చరణ్‌లోని 'రామ్' అనే పదం ధర్మానికి, కరుణకు చిహ్నమని పేర్కొన్నారు. అలాగే మనవరాలికి పెట్టిన 'అన్వీర దేవి' అనే పేరు దైవిక శక్తికి రూపమని, కనకదుర్గమ్మ తల్లి దీవెనలతో పెట్టిన ఈ పేరు భయం లేని తనాన్ని, అచంచలమైన ధైర్యాన్ని సూచిస్తుందని ఆయన తెలిపారు. అపరిమితమైన ఆనందంతో ఈ పేర్లను ప్రకటిస్తున్నామని, కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న ఈ చిన్నారులకు అందరి దీవెనలు ఉండాలని చిరంజీవి ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటో వైరల్‌గా మారింది.



# సంయుక్త సైలెంట్ గానే దూసుకెళ్తుందిగా

సంయుక్త మీనన్ కు మలయాళ సినీ ఇండస్ట్రీలో ఇప్పటికే మంచి గుర్తింపు ఉంది. అక్కడ చేసిన విభిన్న పాత్రల ద్వారా తన నటనా సామర్థ్యాన్ని ఋజువు చేసుకున్న ఆమె, ఇప్పుడు టాలీవుడ్ లో కూడా అదే దిశగా అడుగులు వేస్తున్నారు. నటనా ప్రాధాన్యమున్న పాత్రలను ఎంపిక చేసుకుంటూ కెరీర్లో సంయుక్త మీనన్ ముందుకు వెళ్తున్నారు. సంయుక్త రీసెంట్ టైమ్స్ లో గ్లామర్ కంటే యాక్టింగ్ ఓరియెంటెడ్ సినిమాలనే చేసుకుంటూ కెరీర్లో ముందుకెళ్తున్నారు. ప్రస్తుత కాలంలో గ్లామర్ కంటే నటనకు ప్రాధాన్యమిచ్చే హీరోయిన్ల కొరత ఎక్కువవుతున్న నేపథ్యంలో సంయుక్త తనకంటూ ప్రత్యేకమైన స్థానం ఏర్పరచుకుంటున్నారు. సంయుక్త స్క్రీన్ పై సైలెంట్ గా కనిపించినా, ఫ్రేమ్ ను తనవైపు తిప్పుకునే సామర్థ్యం ఆమెకుంది. రీసెంట్ గా సంయుక్త నటించిన సినిమాల్లో స్క్రీన్ పై ఆమె కనిపించే టైమ్ తక్కువైనా, తన ప్రెజెన్స్ తో ఆడియన్స్ దృష్టిని పూర్తిగా ఆకర్షించే శక్తి ఆమెకు ఉందని తాజాగా మరోసారి ప్రూవ్ అయింది. రీసెంట్ గా శర్వానంద్ నటించిన నారీ నారీ నడుమ మురారి సినిమాలో సంయుక్త క్యారెక్టర్ పెద్దది కాకపోయినా, తెరపై కనిపించిన ప్రతీ ఫ్రేమ్‌లోనూ ఆమె స్పెషల్ ఇంపాక్ట్ చూపించింది. కళ్లలో ఆకర్షణ, ఎమోషన్స్ ను పలికించడంతో పాటూ మంచి డైలాగ్ డెలివరీ.. ఈ మూడు అంశాలు సినిమాలో ఆమె క్యారెక్టర్ ను హైలైట్ చేశాయి. కథలో భాగంగా మాత్రమే కాకుండా సీన్ కు బలం చేకూర్చే నటిగా సంయుక్త నటించిన విధానం అందరినీ ఆకట్టుకుంది. ఇక రీసెంట్ గా వచ్చిన స్వయంభు టీజర్ లో కూడా అదే అంశం స్పష్టమైంది. స్వయంభు మూవీలో నభా నటేష్ గ్లామర్ తో ఆకట్టుకునే ప్రయత్నం చేసినప్పటికీ, సంయుక్త మాత్రం యోధురాలిలా కనిపిస్తూ టీజర్ తోనే తనదైన ముద్ర వేశారు. టీజర్ లో ఆమె లుక్, బాడీ లాంగ్వేజ్, యాక్షన్ షాట్స్ లో కనిపించిన తీరు ఇవన్నీ హైలైట్ గా నిలవగా, గ్లామర్ కు భిన్నంగా, కంటెంట్ ఆధారంగా నిలిచే పాత్రలను ఎంచుకుంటూ ఆమె సైలెంట్ గానే తన కెరీర్ గ్రాఫ్ ను పెంచుకుంటున్నారు. చిన్న పాత్ర అయినా, పెద్ద ఇంపాక్ట్ చూపించగల నటిగా సంయుక్త మీనన్ పేరు బలంగా వినిపిస్తోంది. స్వయంభు లాంటి ప్రాజెక్టులు ఆమెకు మరిన్ని అవకాశాలు తెచ్చి పెట్టే అవకాశముంది.





# రణ్‌వీర్ సింగ్ కు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు

బాలీవుడ్ ప్రముఖ నటుడు రణ్‌వీర్ సింగ్ కు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు వచ్చాయి. రణ్‌వీర్‌ను, అతడి దగ్గర పనిచేస్తున్న వారినీ చంపేస్తానని బిష్ణోయ్ అనుచరుడి పేరుతో ఓ దుండగుడు హెచ్చరించాడు. ప్రముఖ దర్శకుడు రోహిత్ శెట్టిని కూడా ఇదే తరహాలో బెదిరించాడు. ఈ మేరకు వాట్సాప్‌లో ఓ ఆడియో సందేశం పంపించినట్లు సమాచారం. ఈ బెదిరింపు సందేశంతో బాలీవుడ్ లో కలకలం రేగుతోంది. తనను తాను బిష్ణోయ్ అనుచరుడిగా పేర్కొంటూ హ్యారీ బాక్సర్ అనే వ్యక్తి ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. తన డిమాండ్లను అంగీకరించకపోతే ఆ సెలెబ్రిటీలతోపాటు వారి సిబ్బందినీ హత్య చేస్తామని హెచ్చరించాడు. భవిష్యత్తులో ఏడు తరాలకు గుర్తుండి పోయేలా హత్య జరుగుతుందని వార్నింగ్ ఇచ్చాడు. 'రణ్‌వీర్ సింగ్.. భవిష్యత్తులో ఏడు తరాలకు గుర్తుండిపోయేలా నిన్ను హత్య చేస్తాం. నువ్వు మా బెదిరింపులను లెక్క చేయకపోగా మిగతా వారికీ ఉచిత సలహాలు ఇస్తున్నావు. పోలీసులకు ఫిర్యాదు చేసేలా వారిని ప్రోత్సహిస్తున్నావు. నువ్వు కూడా ఓ కంప్లెయింట్ చేసినట్టున్నావు. పర్వాలేదు. ఇక నీకు మామూలుగా చెప్పం. నీ దగ్గర ఎవరెవరు పనిచేస్తున్నారు.. వారు ఎప్పుడు వస్తారు, ఎప్పుడు వెళతారు..? వారి కుటుంబాలు ఎక్కడ ఉంటున్నాయనే వివరాలు మొత్తం మా దగ్గర ఉన్నాయి. వారితో మొదలు పెడతాం. ఒక్కొక్కరినీ టా÷-గ్గ÷ట్ చేసి చంపేస్తుంటే అప్పుడు నీకు తెలిసివస్తుంది. నీకు ఇంకా టైమ్ ఉంది. హత్యలు మొదలయ్యేలోపే మేలుకో' అంటూ దుండగుడు తన ఆడియో సందేశంలో బెదిరించాడు. దర్శకుడు రోహిత్ శెట్టికి కూడా ఇది వర్తిస్తుందని అన్నాడు.



# ఓటిటిలోనూ మనశంకర వరప్రసాద్ గారు దూకుడు

చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'మన శంకరవరప్రసాద్ గారు' థియేటర్‌లలో సందడి చేసి రికార్డులు సృష్టించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీలోనూ హవా చూపిస్తోంది. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం నెల రోజుల తర్వాత ఫిబ్రవరి 11న జీ5 వేదికగా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. అక్కడ కూడా ఒక్క రోజులోనే రికార్డును సృష్టించింది. ఏకంగా 24 గంటల్లో 200 మిలియన్ల మినిట్స్‌ను సొంతం చేసుకుంది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ఇది ఓ కొత్త రికార్డ్ అని సంస్థ జి5 సంస్థ వెల్లడించింది. థియేటర్‌లోనే కాదు.. ఓటీటీలోనూ మరిన్ని రికార్డులు తన ఖాతాలో వేసుకోవడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా రూ.375 కోట్లు వసూలు చేసి చిరు కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల లిస్ట్‌లో చేరింది. ఈ విజయంపై చిరంజీవి గతంలో మాట్లాడారు. 'వెండితెర మీద నన్ను చూడగానే మీరు వేసే విజిల్స్, చప్పట్లే నన్ను నడిపించే శక్తి. రికార్డులు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ, మీరు నాపై కురిపించే ప్రేమ మాత్రం శాశ్వతం' అని అన్నారు. నయనతార హీరోయిన్‌గా కనిపించిన ఈ చిత్రంలో వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించి నవ్వులు పూయించారు.

# కథాకథనంలో కనిపించని కెమిస్ట్రీ

## ఫర్వా లేదనిపించేలా ఫంకీ మూవీ

విష్వక్‌సేన్ వరుస సినిమాలతో అలరిస్తున్నప్పటికీ విజయం దక్కిన సినిమాలు తక్కువే. 'జాతి రత్నాలు'తో విజయాన్ని అందుకున్న దర్శకుడు కేవీ అనుదీప్ కాంబినేషన్‌లో వచ్చిన తాజా చిత్రమే 'ఫంకీ'. ఓ కొత్త దర్శకుడు. మంచి ప్రొడక్షన్స్ అనే నిర్మాణ సంస్థలో అవకాశం అందుకుని రూ.4 కోట్లలో పూర్తి చేస్తానని చెప్పి 'ఫంకీ' అనే సినిమాని మొదలు పెడతాడు. ఆ బ్జడెట్ కాస్త రూ.40 కోట్లకు చేరినా సినిమా పూర్తి కాదు. దాంతో మంచి నిర్మాత (నరేశ్) ఒత్తిడికి గురై ఆస్పత్రిలో చేరాల్సి వస్తుంది. అది తెలుసుకున్న నిర్మాత కుమార్తె చిత్ర (కయాదు లోహార్) సినిమా బాధ్యతల్ని తీసుకుంటుంది. బడ్జెట్ పెరగకుండా దర్శకుడితో మూవీ చేయి-ుస్తానని చెప్పి, రంగంలోకి దిగుతుంది. మరి అనుకున్న బడ్జెట్‌లోనే కోమల్‌తో సినిమాని పూర్తి చేయించిందా? అది పూర్తయ్యేలోపు ఆ ఇద్దరి మధ్య ఏం జరిగిందన్నదే చిత్రకథ. కథ కంటే ఇందులో నవ్వులే కీలకమని నిర్మాత నాగవంశీ ముందే ప్రేక్షకుల్ని సిద్ధం చేశారు. ఆయన చెప్పినట్టే అనుదీప్ మార్క్ పాత్రలు, సంభాషణలు ఈ సినిమాకి కీలకం. అయితే సినిమాకి కథ కూడా అవసరమే అనే విషయాన్ని 'ఫంకీ' అడుగడుగునా గుర్తు చేస్తుంది. సరైన కథంటూ లేకపోతే మిగతా హంగులు ఎన్ని ఉన్నా అవేవీ పెద్దగా ప్రభావం చూపించవని ఈ సినిమా మరోమారు నిరూపిస్తుంది. 'జాతిరత్నాలు'తో తెలుగు ప్రేక్షకులకు ఓ కొత్త రకమైన హాస్యాన్ని పరిచయం చేశారు అనుదీప్. అమాయకత్వం నిండిన పాత్రలు చేసే అల్లరి, ఆ పాత్రలు మాట్లాడుకునే విధానం నుంచి పండిన హాస్యం ప్రేక్షకులకు గమ్మత్తుగా అనిపించింది. అప్పట్నుంచి అనుదీప్ ప్రతి సినిమానీ అదే పంథాలో తెరకెక్కిస్తున్నారు. 'ఫంకీ'లో కొన్ని సంభాషణలు మినహా మిగతావేవీ సరైన ప్రభావం చూపించవు. కథ కూడా సినిమా రంగంతో ముడిపడింది కావడంతో, సంభాషణలు సినీ పరిశ్రమ వాతావరణం గురించి అవగాహన ఉన్నవాళ్లకు అర్థమవుతాయే తప్ప సామాన్య ప్రేక్షకులకు పెద్దగా కిక్ ఇవ్వవు. అతిథి పాత్రలు ఇందులో చాలానే ఉన్నాయి. అయితే, ఒకట్రెండు మినహా మిగిలివన్నీ కూడా బలవంతంగానే అనిపిస్తాయి తప్ప, పెద్దగా కథకు అవసరం అన్నట్టుగా అనిపించవు. సినిమాల్లో భావోద్వేగాలు ప్రధానం. అలాంటి సినిమాని తెరకెక్కించే దర్శకుడిని భావోద్వేగాలు, బంధుత్వాల గురించి అసలేమీ తెలియనివాడిలా చూపించడం కూడా అంతగా కుదరలేదు. కథానాయిక పాత్ర సినిమాలో కీలకం. చాలా సన్నివేశాల్లో ఆమె కనిపిస్తూ, అందంతో కట్టిపడేస్తుంది. కానీ ఆ పాత్ర మాత్రం కథపై పెద్దగా ప్రభావమే చూపించదు. నరేశ్, సంపత్‌రాజ్... ఇలా మరికొన్ని పాత్రలు మినహా మిగిలిన వారికి పెద్దగా ప్రాధాన్యం లేదు. అనుదీప్ బలం ఆయన మార్క్ సంభాషణలే. ఇందులోనూ అవే పనిచేశాయి. ఇందులోనూ ఓ కథ ఉందని అప్పుడప్పుడూ అనిపించినా, ఆ వెంటనే ఆగిపోయిన సినిమాలా కథ కూడా అక్కడే ఉంటుంది తప్ప ఎంతకీ ముందుకు సాగదు. పతాక సన్నివేశాల్లో నాయకానాయికలు ఒకరికొకరు ప్రేమని వ్యక్తం చేసుకోవడం, కథానాయకుడికీ, తల్లికీ మధ్య తీర్చిదిద్దిన భావోద్వేగాలు సినిమాకి కీలకం. విష్వక్‌సేన్ తన పాత్రని బాగా అర్థం చేసుకుని అందులో ఒదిగిపోయే ప్రయత్నం చేశారు. భీమ్స్ స్వరపరిచిన పాటలు బాగున్నాయి. చిత్రీకరణ కూడా మెప్పిస్తుంది. విజువల్స్ నాణ్యంగా ఉన్నాయి. అనుదీప్ ఇదివరకు తీసిన 'జాతిరత్నాలు' ఒక ప్రత్యేకమైన చిత్రంగా నిలిచింది.



# కరీంనగర్‌లో కమలం ముందంజ...

## కార్పొరేషన్ అధికారంపై దృష్టి

**కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీ బలం 35కు చేరింది**

**ఫలితాల అనంతరం పలు కార్పొరేటర్ల మద్దతుతో బీజేపీ ఆధిక్యం**

**ఎక్స్‌అఫీషియో సభ్యులతో మెజారిటీ లెక్కలు పూర్తి**

**మరికొందరు కార్పొరేటర్లు మద్దతు ప్రకటించే అవకాశమని పార్టీ వర్గాల సమాచారం**





కరీంనగర్, జనతా న్యూస్: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల అనంతరం స్థానిక రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మొత్తం 66 డివిజన్లకు జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 30 స్థానాల్లో విజయం సాధించగా, ఫలితాలు వెలువడిన కొద్దిసేపటికే పలువురు కార్పొరేటర్లు ఆ పార్టీకి మద్దతు ప్రకటించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ పరిణామాలతో కార్పొరేషన్‌లో బీజేపీ బలం 35కు చేరిందని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, 13వ డివిజన్ నుండి స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన తెల్ల లక్ష్మీతో పాటు ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ తరఫున గెలిచిన విప్పల సాయి జ్యోతి బీజేపీలో చేరినట్లు తెలిపారు. వీరు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారని పేర్కొన్నారు. అనంతరం మరికొందరు స్వతంత్ర కార్పొరేటర్లు మరియు బీజేపీకి అనుకూలంగా ఉన్న నాయకులు కూడా మద్దతు ప్రకటించినట్లు సమాచారం. కరీంనగర్ కార్పొరేషన్‌లో మొత్తం 66 మంది ఎన్నికైన కార్పొరేటర్లతో పాటు స్థానిక ఎమ్మెల్యేలు మరియు ఎంపీ ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఉండటంతో మొత్తం సభ్యుల సంఖ్య 69కు చేరనుంది. ఈ లెక్కన మెజారిటీకి అవసరమైన సంఖ్య 35గా భావిస్తున్నట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం బీజేపీకి అనుకూలంగా ఉన్న సభ్యుల సంఖ్య 35కు చేరిందని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. ఇంకా కొంతమంది స్వతంత్ర మరియు ఇతర పార్టీలకు చెందిన కార్పొరేటర్లు కూడా మద్దతు ప్రకటించే అవకాశముందని బీజేపీ వర్గాలు తెలిపాయి. అయితే అధికారికంగా చేరికలు లేదా మద్దతులపై స్పష్టత రానున్న రోజుల్లో వెల్లడయ్యే అవకాశముంది. కార్పొరేషన్‌లో పాలకవర్గ ఏర్పాటుపై తుది నిర్ణయాలు తీసుకునే ప్రక్రియ త్వరలో ప్రారంభమయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం నగరంలో వివిధ పార్టీల నాయకులు తమ తమ మద్దతుదారులతో సమావేశాలు నిర్వహిస్తూ భవిష్యత్ పాలనా సమీకరణాలపై చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. కొత్త పాలక వర్గం ఏర్పాటుపై అధికారిక ప్రకటనలు వెలువడే వరకు స్థానిక రాజకీయాల్లో ఆసక్తి కొనసాగనుంది.

# శ్రీ చైతన్య విద్యార్థులకు బంగారు పతకాలు

## విజేతలకు నగదు ప్రోత్సాహకం అందజేత



తిమ్మాపూర్, జనతా న్యూస్: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండీ కాలనీలో ఉన్న శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జేఎన్టీయూహెచ్ నిర్వహించిన 14వ కాన్వొకేషన్‌లో బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో విజేతలను అభినందించారు. కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాదులో జరిగిన జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ కాన్వొకేషన్‌లో తమ కళాశాల విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించడం ఆనందంగా ఉందన్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ డిజైన్ విభాగానికి చెందిన సముద్రాల శ్రీవిద్య, సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన నాదెం వేణు తమ తమ విభాగాల్లో అగ్రస్థానంలో నిలిచి పతకాలు అందుకున్నట్లు తెలిపారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శనం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన పేర్కొన్నారు. విజేతలకు ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. జి. వెంకటేశ్వర్లు, విభాగాధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కార్పొరేషన్‌పై కాషాయ పట్టు

## బండి సంజయ్ ఒంటరి పోరాటానికి ఫలితం

**కీలక స్థానాల్లో బీజేపీ ఆధిక్యం, మేయర్ ఎన్నికలో కమలానికి అనుకూల సమీకరణాలు**

**కార్యకర్తల శ్రమ, కేంద్ర నాయకత్వ మద్దతుతో బీజేపీ జయధ్వజం**



కరీంనగర్, జనతా న్యూస్: కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికల ఫలితాలు జిల్లాలో రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చేశాయి. మొత్తం 66 డివిజన్లలో బీజేపీ 30 స్థానాలు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించగా, కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 9, ఎంఐఎం 3, ఇండిపెండెంట్లు 6, ఫార్వర్డ్ బ్లాక్ 2 స్థానాలు గెలుచుకున్నాయి. స్పష్టమైన మెజారిటీ ఎవరికి రాకపోయినా, మేయర్ ఎన్నికలో కమల దళానికి అనుకూల వాతావరణం ఏర్పడినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

### బండి సంజయ్ ఒంటరి పోరాటం ఫలించింది

కరీంనగర్ కార్పొరేషన్ ఫలితాల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాత్ర కీలకంగా నిలిచిందనే అభిప్రాయం బీజేపీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో విస్తృత ప్రచారం నిర్వహించి, కార్యకర్తలతో నేరుగా మమేకమవుతూ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం వరకు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ పార్టీని గెలుపు దిశగా నడిపించారని నాయకులు చెబుతున్నారు.

బీజేపీ అభ్యర్థుల్లో అధిక శాతం కేడర్‌కు చెందినవారే ఉండటం, కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వడం పార్టీకి అనుకూలంగా మారిందని పరిశీలకులు భావిస్తున్నారు. ప్రచార సమయంలో ఉదయం నుంచి రాత్రివేళల వరకు డివిజన్లలో తిరుగుతూ బండి సంజయ్ చేపట్టిన విస్తృత ప్రచారం ఫలితాల్లో ప్రతిఫలించిందని బీజేపీ వర్గాలు పేర్కొంటున్నాయి.

### మేయర్ ఎన్నికపై లెక్కలు

మొత్తం 66 డివిజన్లున్న కార్పొరేషన్‌లో మేయర్ ఎన్నికకు అవసరమైన మేజిక్ ఫిగర్ 34. బీజేపీకి 30 స్థానాలు రావడంతో, స్వతంత్రులు మరియు చిన్నపార్టీల మద్దతుతో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పటికే కొంతమంది ఇండిపెండెంట్లు మద్దతు ప్రకటించే అవకాశాలపై చర్చ జరుగుతోందని సమాచారం.

### కాంగ్రెస్‌లో అంతర్గత సమన్వయం లోపం?

అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఆశించిన ఫలితాలు సాధించలేకపోయిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. డివిజన్ స్థాయిలో నాయకత్వ సమన్వయం లోపం, స్థానిక స్థాయిలో అసంతృప్తి వంటి అంశాలు ఫలితాలపై ప్రభావం చూపినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అయితే పార్టీకి 16 స్థానాలు రావడంతో మేయర్ ఎన్నికలో వారి పాత్ర కూడా కీలకంగా మారే అవకాశం ఉంది.

### బీఆర్ఎస్ ప్రభావం తగ్గిందా?

గతంలో కరీంనగర్‌లో బలమైన స్థానం కలిగిన బీఆర్ఎస్ ఈసారి 9 స్థానాలకు పరిమితమైంది. జిల్లాలో బలమైన నాయకత్వం ఉన్నప్పటికీ నగరంలో పార్టీ ప్రభావం తగ్గినట్లు ఫలితాలు సూచిస్తున్నాయని పరిశీలకులు చెబుతున్నారు. భవిష్యత్ స్థానిక రాజకీయాల్లో పార్టీ వ్యూహంపై చర్చ మొదలైంది.

### బీజేపీ శ్రేణుల్లో సంబురాలు

ఫలితాలు వెలువడిన వెంటనే నగరంలోని పలు ప్రాంతాల్లో బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. పార్టీ నాయకులను అభినందిస్తూ కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. ప్రజల విశ్వాసమే తమ విజయానికి కారణమని, నగర అభివృద్ధికి కృషి చేస్తామని బీజేపీ నాయకులు తెలిపారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ, కరీంనగర్ ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలనపై నమ్మకంతో బీజేపీకి మద్దతు ఇచ్చారని అన్నారు. నగరానికి కేంద్ర నిధులను మరింతగా తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లేలా పని చేస్తామని పేర్కొన్నారు.



### భవిష్యత్ రాజకీయాలపై దృష్టి

కరీంనగర్ కార్పొరేషన్ ఫలితాలు జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలపై కూడా ప్రభావం చూపే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మేయర్ ఎన్నికలో తుది సమీకరణాలు ఎలా ఉండబోతున్నాయనే దానిపై ఆసక్తి నెలకొంది. మొత్తంగా ఈ ఎన్నికలు జిల్లాలో ప్రతి పార్టీకి స్పష్టమైన రాజకీయ సంకేతాలు ఇచ్చాయి. కరీంనగర్ నగరంలో కమల దళం ముందంజలో నిలవగా, మేయర్ ఎన్నిక వరకు రాజకీయ సమీకరణాలు మరింత ఉత్కంఠగా మారనున్నాయి.

# కరీంనగర్ కార్పొరేషన్ ఫలితాలపై బండి సంజయ్ స్పందన

## హైదరాబాద్‌పైనా కాషాయ జెండా ఎగరేస్తామని వ్యాఖ్య

## బీజేపీ విజయం కార్యకర్తల శ్రమ ఫలితమని అభిప్రాయం

కరీంనగర్, జనతా న్యూస్: కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికల ఫలితాలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. నగరంలో బీజేపీ అభ్యర్థులకు ప్రజలు విశ్వాసం వ్యక్తం చేసి గెలిపించారని, ఈ ఫలితాలు భవిష్యత్ రాజకీయాలపై ప్రభావం చూపనున్నాయని ఆయన అన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం స్థానిక బీజేపీ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడిన ఆయన పలు రాజకీయ వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించడం కార్యకర్తల కృషి, ప్రజల మద్దతు వల్లే సాధ్యమైందని బండి సంజయ్ పేర్కొన్నారు. ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలనను దృష్టిలో పెట్టుకుని బీజేపీ అభ్యర్థులను గెలిపించారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విజయాన్ని పార్టీ శ్రేణులకు, ఓటర్లకు అంకితం చేస్తున్నామని తెలిపారు. కరీంనగర్ ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీపై విశ్వాసంతో బీజేపీకి మద్దతు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. నగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే నిధులు కేటాయించిందని, రాబోయే కాలంలో మరింత అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా పాలనను ముందుకు తీసుకెళ్తామని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పనిచేస్తామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు సమష్టిగా పనిచేశారని, అభ్యర్థుల ఎంపికలో కేడర్‌కు ప్రాధాన్యత ఇచ్చామని ఆయన వివరించారు. ఎన్నికల ఫలితాలు ప్రజల తీర్పును ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. నగరంలో గెలిచిన అభ్యర్థులతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలపై కూడా ఆయన స్పందించారు. కరీంనగర్ ఫలితాలు భవిష్యత్‌లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు దిశానిర్దేశం చేస్తాయని, బీజేపీకి ప్రజల్లో పెరుగుతున్న మద్దతు స్పష్టమవుతోందని అన్నారు. హైదరాబాద్‌లోనూ పార్టీ బలపడుతోందని, రాబోయే ఎన్నికల్లో అక్కడ కూడా విజయాన్ని సాధించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. బీజేపీ విజయంతో నగరంలోని పలు ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి.

బండి సంజయ్‌ను అభినందిస్తూ కార్యకర్తలు సమావేశమయ్యారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మొత్తంగా, కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికల ఫలితాలపై బీజేపీ వర్గాల్లో ఉత్సాహం నెలకొనగా, మేయర్ ఎన్నికకు సంబంధించి తదుపరి రాజకీయ సమీకరణాలపై చర్చ కొనసాగుతోంది.

# జిల్లా మున్సిపల్ ఫలితాలతో మారిన రాజకీయ సమీకరణాలు

## కరీంనగర్‌లో బీజేపీ ఆధిక్యం -- జమ్మికుంటలో హంగ్ పరిస్థితి

## హుజురాబాద్, చొప్పదండిలో కాంగ్రెస్ స్పష్టమైన మెజారిటీ

కరీంనగర్, జనతా న్యూస్: జిల్లాలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడగా కరీంనగర్ నగరపాలక సంస్థతో పాటు హుజురాబాద్, చొప్పదండి, జమ్మికుంట మున్సిపాలిటీల్లో రాజకీయ సమీకరణాలు కొత్త మలుపు తిరిగాయి. కొన్ని చోట్ల స్పష్టమైన మెజారిటీలు నమోదవగా, మరికొన్ని చోట్ల హంగ్ పరిస్థితులు నెలకొనడంతో పాలనా ఏర్పాట్లపై ఆసక్తి నెలకొంది.

### కరీంనగర్ నగరపాలక సంస్థలో బీజేపీ అతిపెద్ద పార్టీ

కరీంనగర్ నగరపాలక సంస్థలో మొత్తం 66 డివిజన్లకు గాను బీజేపీ 30 స్థానాలు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా నిలిచింది. కాంగ్రెస్ 16 డివిజన్లు, బీఆర్ఎస్ 9 డివిజన్లు, ఎంఐఎం 3 డివిజన్లు గెలుచుకోగా ఇండిపెండెంట్లు 6, ఫార్వర్డ్ బ్లాక్ 2 స్థానాలు సాధించాయి. మేయర్ పదవికి అవసరమైన మెజారిటీ సంఖ్య 34 కాగా ఏ ఒక్క పార్టీకి స్వతంత్రంగా మెజారిటీ రాకపోవడంతో మద్దతుల సమీకరణాలు కీలకంగా మారాయి. ఇండిపెండెంట్లు, చిన్నపార్టీల వైఖరి ఆధారంగా మేయర్ ఎన్నికలో తుది సమీకరణాలు నిర్ణయంకానున్నాయి.

### హుజురాబాద్‌లో కాంగ్రెస్ పూర్తి మెజారిటీ

హుజురాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 30 వార్డుల్లో కాంగ్రెస్ 16 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీ సాధించింది. బీఆర్ఎస్ 8, బీజేపీ 5, ఇండిపెండెంట్ 1 వార్డులో గెలిచారు. దీంతో చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ స్వయంగా కైవసం చేసుకునే పరిస్థితి ఏర్పడింది. గతంలో బలంగా ఉన్న బీఆర్ఎస్ ఈసారి పరిమిత స్థానాలకు మాత్రమే పరిమితమైంది.

### చొప్పదండిలో కాంగ్రెస్ ఆధిపత్యం

చొప్పదండి మున్సిపాలిటీలో మొత్తం 14 వార్డుల్లో కాంగ్రెస్ 10 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన ఆధిక్యం సాధించింది. బీజేపీ 3, బీఆర్ఎస్ 1 వార్డులో గెలిచాయి. ఫలితంగా చైర్మన్ పదవి కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

### జమ్మికుంటలో హంగ్ పరిస్థితి

జమ్మికుంట మున్సిపాలిటీలో మొత్తం 30 వార్డుల్లో బీఆర్ఎస్ 12, కాంగ్రెస్ 10, బీజేపీ 4, ఇతరులు 4 స్థానాలు గెలుచుకోవడంతో హంగ్ పరిస్థితి నెలకొంది. చైర్మన్ ఎన్నికలో మద్దతుల సమీకరణాలు కీలకంగా మారే అవకాశముంది. ఇండిపెండెంట్లు, చిన్నపార్టీల నిర్ణయం తుది ఫలితాన్ని ప్రభావితం చేయనుంది.

### జిల్లావ్యాప్తంగా రాజకీయ సంకేతాలు

మొత్తం ఫలితాలను పరిశీలిస్తే జిల్లాలో ప్రతి పార్టీకి భిన్నమైన సంకేతాలు వెళ్లాయి. కరీంనగర్ నగరంలో బీజేపీ బలమైన స్థానాన్ని సంపాదించగా, హుజురాబాద్ మరియు చొప్పదండిలో కాంగ్రెస్ మెజారిటీ సాధించింది. జమ్మికుంటలో మాత్రం సమీకరణాల రాజకీయాలు ప్రధానంగా మారాయి.

ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా పూర్తయిందని అధికారులు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్ల మధ్య పారదర్శకంగా ఓట్ల లెక్కింపు జరిగింది. ఫలితాలు వెలువడడంతో మున్సిపాలిటీల్లో కొత్త పాలక వర్గాల ఏర్పాటుకు చర్యలు ప్రారంభమయ్యాయి.

స్థానిక అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదలపై కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో మేయర్, చైర్మన్ ఎన్నికల ప్రక్రియలు పూర్తయ్యే వరకు రాజకీయ చర్చలు కొనసాగనున్నాయి.

# చెయ్యెత్తి జై కొట్టిన హుస్నాబాద్!

**మంత్రి పొన్నం ప్రభాకర్ సారథ్యంలో కాంగ్రెస్ ఘన విజయం**

**20 వార్డుల్లో 16 కాంగ్రెస్ ఖాతాలో**

**బీఆర్ఎస్‌కు నాలుగు స్థానాలకే పరిమితం**

**బండి సంజయ్ ప్రచారం చేసినా... ఖాతా తెరవని బీజేపీ**

**మున్సిపల్ పీఠం మహిళకే దక్కే సూచనలు**

హుస్నాబాద్,జనత న్యూస్: మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది. 20 వార్డులకు గాను 16 స్థానాలను కైవసం చేసుకొని స్పష్టమైన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో సాగిన వ్యూహాత్మక ప్రచారం ఫలితాన్నిచ్చినట్లు పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత వరుసగా రెండుసార్లు విజయం సాధించిన బీఆర్ఎస్ ఈసారి ఎదురుదెబ్బ తిన్నది. హ్యాట్రిక్ లక్ష్యంగా బరిలోకి దిగిన ఆ పార్టీ నాలుగు స్థానాలకే పరిమితమైంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రచారం చేసినప్పటికీ, బీజేపీ ఒక్క సీటూ గెలుచుకోలేకపోయింది. ఎన్నికల ముందు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత విజయం సాధించగా, మాజీ వైస్‌చైర్‌పర్సన్ ఐలేని అనిత ఓటమి చెందారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి 17వ వార్డులో గాదెపాక రవీందర్ (బీఆర్ఎస్) చేతిలో పరాజయం పాలవడం చర్చనీయాంశమైంది. మున్సిపల్ చైర్మన్ పదవి ఎస్సీ జనరల్‌కు కేటాయించబడిన నేపథ్యంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన పురుష అభ్యర్థుల ఓటమితో సమీకరణాలు మారాయి. ఈ పరిణామాల దృష్ట్యా చైర్మన్ పదవి మహిళా అభ్యర్థికి దక్కే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం వరకు ప్రతి దశలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమన్వయం చేసిన వ్యూహం విజయానికి దోహదపడినట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఫలితాల అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.





# హుస్నాబాద్ ప్రజల ఆశీర్వాదం..

**అభివృద్ధికి ఇచ్చిన నిదర్శనం**

**గెలిచిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం**

హుస్నాబాద్, జనత న్యూస్:హుస్నాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి ఘనవిజయం అందించిన పట్టణ ప్రజలందరికీ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గెలిచిన అభ్యర్థులకు స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపిన ఆయన, అనంతరం మీడియాతో మాట్లాడారు. అభివృద్ధిని కాంక్షించి, సంక్షేమానికి పట్టం కట్టిన హుస్నాబాద్ ప్రజల తీర్పును శిరసా వహిస్తామని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పట్టణాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. 50 శాతం ఓట్లు వేసి కాంగ్రెస్‌ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 90 శాతానికి పైగా స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ప్రజా పాలనకు ప్రజలు ఇస్తున్న మద్దతుకు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నుండి మున్సిపల్ ఎన్నికల వరకు ప్రజలు కాంగ్రెస్‌కు అండగా నిలుస్తున్నారని, ఈ విజయం తమపై బాధ్యతను మరింత పెంచిందని అన్నారు.పట్టణ ప్రాంతాల్లో బీజేపీ గ్రాఫ్ పడిపోయిందని, బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టారని విమర్శించారు. చుట్టూ నాలుగు జిల్లా కేంద్రాలు ఉన్నప్పటికీ, హుస్నాబాద్‌ను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా మార్చేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ వంటి పథకాలే ఈ విజయానికి కారణమని మంత్రి పునరుద్ఘాటించారు.తాను ఇన్చార్జిగా ఉన్న మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు మున్సిపాలిటీలను కాంగ్రెస్ గెలవడం హర్షణీయమన్నారు.రాబోయే మూడేళ్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పట్టణాల్లో మౌలిక సదు-పాయాల కల్పనకు పెద్దపీట వేస్తామని, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు.



# కరీంనగర్ నగరపాలక సంస్థ ఫలితాలు ప్రకటింపు

**పార్టీల వారీగా గెలిచిన అభ్యర్థుల వివరాలు వెల్లడి**

కరీంనగర్, జనతా న్యూస్: నగరపాలక సంస్థ రెండవ సాధారణ ఎన్నికల ఫలితాలు అధికారికంగా ప్రకటించడంతో మొత్తం 66 డివిజన్లకు సంబంధించిన గెలిచిన అభ్యర్థుల వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీల మధ్య జరిగిన పోటీలో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకోగా, కాంగ్రెస్, బీఆర్ఎస్ తదితర పార్టీలు కూడా గణనీయమైన స్థానాలు దక్కించుకున్నాయి. స్వతంత్ర అభ్యర్థులు, చిన్నపార్టీలు కూడా కొన్ని డివిజన్లలో విజయం సాధించాయి.

**పార్టీల వారీగా గెలుపొందిన స్థానాలు**

బీజేపీ -- 30
కాంగ్రెస్ -- 16
బీఆర్ఎస్ -- 9
ఎంఐఎం -- 3
ఇండిపెండెంట్లు -- 6
ఫార్వర్డ్ బ్లాక్ -- 2

మొత్తం 66 డివిజన్లకు ఫలితాలు ప్రకటించబడ్డాయి. కార్పొరేషన్‌లో ఏ పార్టీకి పూర్తిస్థాయి మెజారిటీ రాకపోయినా, బీజేపీ అతిపెద్ద పార్టీగా నిలవడంతో భవిష్యత్ పాలనా ఏర్పాట్లపై రాజకీయ వర్గాల్లో చర్చ ప్రారంభమైంది. మేయర్ ఎన్నికలో ఇతర పార్టీలు, స్వతంత్రుల మద్దతు కీలకంగా మారే అవకాశం ఉందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

**గెలిచిన అభ్యర్థుల జాబితా**

1. బారి అపర్ణ -- బీజేపీ
2. కొలగాని శ్రీనివాస్ -- బీజేపీ
3. సాధినేని లావణ్య -- బీజేపీ
4. బూపతి రవీంధర్ -- బీజేపీ
5. గాదె రూప -- బీఆర్ఎస్
6. మేకల వెంకటేష్ -- బీజేపీ
7. ఆకుల నందిని -- ఇండిపెండెంట్
8. కాలువ మల్లేషం -- బీఆర్ఎస్
9. పాడిశెట్టి వసంతలక్ష్మీ -- కాంగ్రెస్
10. సౌగాని కొమురయ్య -- ఇండిపెండెంట్
11. ఆకుల నర్మధ -- కాంగ్రెస్
12. చొప్పరి జయశ్రీ -- బీజేపీ
13. తెల్ల లక్ష్మీ -- ఇండిపెండెంట్
14. గడ్డి ప్రదీప్ -- బీఆర్ఎస్
15. విప్పల సాయిజ్యోతి -- ఫార్వర్డ్ బ్లాక్
16. కాంతాల జగన్ రెడ్డి -- కాంగ్రెస్
17. వేముల కవిత -- ఇండిపెండెంట్
18. వాసాల రమేష్ -- బీజేపీ
19. సుధగోని మాధవి -- బీఆర్ఎస్
20. పర్వతం మల్లేషం -- ఇండిపెండెంట్
21. వరాల నర్సింగం -- కాంగ్రెస్
22. బండ రమణారెడ్డి -- బీజేపీ
23. గుమ్మడి రాజ్ కుమార్ -- కాంగ్రెస్
24. ఓంటెల సత్యనారాయణ -- బీజేపీ
25. గంట శ్రీనివాస్ -- కాంగ్రెస్
26. అంజన్ కుమార్ వైద్యుల -- కాంగ్రెస్
27. బోట్ల శ్యామల -- ఫార్వర్డ్ బ్లాక్
28. నున్సావత్ బాస్కర్ -- కాంగ్రెస్
29. సోమిడి వేణు ప్రసాద్ -- బీజేపీ
30. కల్లెపల్లి శారధ -- కాంగ్రెస్
31. ఎస్.డి. ముకద్దర్ ఉస్సేన్ -- బీఆర్ఎస్
32. షేక్ యూసుఫ్ -- బీఆర్ఎస్
33. హీనా అఫ్రీన్ -- కాంగ్రెస్
34. సమీనా పర్వీన్ -- ఇండిపెండెంట్
35. సాధవేణి సుజాత -- బీజేపీ
36. తోట అనిల్ -- బీజేపీ
37. కేఎపిపి చంద్ర -- బీజేపీ
38. దేవసాని సరస్వతి -- బీజేపీ
39. మాసం గణేష్ -- ఇండిపెండెంట్
40. నలువాల పుష్పలత -- బీఆర్ఎస్
41. వేనంక రేణుక -- బీజేపీ
42. వై. సునీల్ రావు -- బీజేపీ
43. పొన్నం లక్ష్మీ గౌడ్ -- బీజేపీ
44. చాడగొండ కవిత -- కాంగ్రెస్
45. గుగ్గిళ్ల జయశ్రీ -- బీఆర్ఎస్
46. మల్లిఖార్జున్ రాజేందర్ -- కాంగ్రెస్
47. గాజ రమా -- బీజేపీ
48. కర్ర పద్మ -- బీజేపీ
49. ఎన్నం లక్ష్మీ ప్రకాష్ -- బీజేపీ
50. బోయినపల్లి ప్రవీణ్ కుమార్ -- బీజేపీ
51. బందారి వేణు -- బీజేపీ
52. సరిల్ల రాజకుమారి -- కాంగ్రెస్
53. కొంపెల్లి స్వేత -- బీజేపీ
54. గొట్టెముక్కుల ఉమ రాణి -- బీజేపీ
55. గుగ్గిళ్లపు మంజూల -- బీజేపీ
56. తాటి ప్రభావతి -- బీజేపీ
57. రమ్య శ్రీ -- బీజేపీ
58. సర్దార్ రవీంధర్ సింగ్ -- బీఆర్ఎస్
59. మహ్మద్ మాజిద్ ఉస్సేన్ -- ఇండిపెండెంట్
60. నసీమ్ సుల్తానా -- ఎంఐఎం
61. మహ్మద్ ఆథీఫ్ -- ఎంఐఎం
62. పెద్దపల్లి శ్రీలేఖ -- బీజేపీ
63. దేశ శిల్ప -- బీజేపీ
64. శ్రీజా పడాల -- కాంగ్రెస్
65. మొసిన్ మొహియుద్దీన్ -- ఎంఐఎం
66. వంగల పవన్ కుమార్ -- బీజేపీ

ఫలితాలు ప్రకటించడంతో కార్పొరేషన్‌లో పాలనా ఏర్పాట్లు, మేయర్ ఎన్నికపై రాజకీయ చర్చలు మరింత వేగం పుంజుకున్నాయి. కొత్తగా ఎన్నికైన ప్రతినిధులు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని స్థానికులు ఆశిస్తున్నారు.

# యాదగిరిగుట్ట మున్సిపల్ లో మరోసారి 'హస్తం' హవా

**2019లో ఏడు స్థానాలు గెలిచిన కాంగ్రెస్ కూటమి**

**తాజాగా తొమ్మిది స్థానాలు గెలిచి సత్తా చాటిన కాంగ్రెస్ కూటమి**

**యాదగిరిగుట్టలో ఎదురులేదని మరోసారి నిరూపించిన 'హస్తం' పార్టీ**

**రెండు స్థానాలు గెలిచి బోణీ కొట్టిన బీజేపీ**

**ఒక్క స్థానానికే పరిమితమై పరాజయం మూటగట్టుకున్న బీఆర్ఎస్**

యాదగిరిగుట్ట :యాదగిరిగుట్ట మున్సిపాలిటీ ఎన్నికల్లో మరోసారి హస్తం హవా కొనసాగింది. కొత్తగా ఏర్పడిన యాదగిరిగుట్ట మున్సిపాలిటీకి 2019లో తొలిసారి ఎన్నికలు జరగగా.. సీపీఐతో జత కట్టిన కాంగ్రెస్ పార్టీ ఏడు స్థానాలు గెలుచుకుంది. కేవలం నాలుగు వార్డులే గెలిచిన బీఆర్ఎస్ పార్టీ అధికార బలాన్ని ఉపయోగించి ఇండిపెండెంట్ గా గెలిచిన ఓ అభ్యర్థిని తమవైపునకు తిప్పుకుని మూడు ఎక్స్ అఫిషియో ఓట్లతో యాదగిరిగుట్ట మున్సిపల్ పీఠాన్ని గులాబీ పార్టీ చేజిక్కించుకుంది. 2019లో ప్రతిపక్షంలో ఉన్నా ఏడు స్థానాలు గెలిచిన కాంగ్రెస్ కూటమి.. ఇప్పుడు ఏకంగా తొమ్మిది స్థానాల్లో జయకేతనం ఎగరవేసింది. మొత్తం 12 వార్డులకు గానూ కాంగ్రెస్ 10 స్థానాల్లో పోటీ చేసి 8 స్థానాలు గెలవగా.. సీపీఐ ఒక స్థానంలో పోటీ చేసి విజయం సాధించింది. కాగా ఎన్నికలకు ముందే కాంగ్రెస్ ఒక వార్డును ఏకగ్రీవంగా తన వశం చేసుకుంది. దీంతో కాంగ్రెస్ కూటమి తొమ్మిది స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో తనకు ఎదురేలేదని కాంగ్రెస్ పార్టీ మరోసారి నిరూపించుకుంది.

**బోణీ కొట్టిన బీజేపీ, ఒక్క స్థానానికే పరిమితమైన బీఆర్ఎస్**

యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికల్లో రెండు వార్డులు గెలుచుకుని బీఆర్ఎస్ పార్టీ బోణీ కొట్టగా.. గత ఐదేళ్లు మున్సిపల్ పీఠంపై కూర్చున్న బీఆర్ఎస్ కేవలం ఒక్క స్థానానికే పరిమితమై ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఇక లోక్‌సభ ఎన్నికల్లో యాదగిరిగుట్ట పట్టణ పరిధిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కంటే అధిక ఓట్లు సాధించిన బీజేపీ.. మున్సిపల్ ఎన్నికల్లోనూ తన మార్క్ చూపెట్టింది. అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలను ఢీకొన్న బీజేపీ.. 1వ వార్డులో, 6వ వార్డులో గెలిచి సత్తా చాటింది. ఇక 2019లో దొడ్డి దారిలో యాదగిరిగుట్ట మున్సిపల్ పీఠాన్ని దక్కించుకున్న బీఆర్ఎస్.. ఒకే ఒక్క స్థానంలో గెలిచి దారుణమైన ఓటమిని చవిచూసింది. 12 స్థానాలకు గానూ 11 స్థానాల్లో పోటీ చేసిన బీఆర్ఎస్.. కేవలం ఒకే స్థానంలో(8వ వార్డు) గెలిచి ఊహించిన పరాభవాన్ని మూటగట్టుకుంది. బీఆర్ఎస్ గెలిచిన ఒక్క స్థానం కూడా అభ్యర్థిపై ఉన్న సానుభూతితోనే వచ్చిందే తప్ప బీఆర్ఎస్ వల్ల కాదని వార్డు ప్రజలు బహిరంగంగా చెప్తున్నారు. 8వ వార్డు కౌన్సిలర్(బీఆర్ఎస్)గా గెలిచిన పేరబోయిన సత్యనారాయణ.. 2019లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ సానుభూతితో పాటు అభ్యర్థి వ్యక్తిత్వం కారణంగానే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఆమాత్రం ఒక్క సీటు దక్కిందని, అంతేతప్ప బీఆర్ఎస్ క్రెడిట్ ఏమీ లేదని వార్డు ఓటర్లు స్పష్టంగా చెప్తున్నారు.

# పటాన్‌చెరులో చక్రం తిప్పిన గూడెం

**ఐదు మున్సిపాలిటీల్లో బిఆర్ఎస్ గెలుపు**

**సంగారెడ్డి,ఫిబ్రవరి13:** పఠాన్‌చెరు నియోజకవర్గంలోని మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్ పార్టీ జోరు కొనసాగుతోంది. ఈ నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీల్లో ఏ ఒక్క చోట కూడా కాంగ్రెస్‌కు మెజార్టీ వార్డులు దక్కలేదు. గుమ్మడిదల, గడ్డపోతారం మున్సిపాలిటీలు బీఆర్ఎస్ కైవసం అయ్యాయి. గుమ్మడిదలలో బీఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలుపొందగా, గడ్డపోతారంలో కూడా స్పష్టమైన ఆధిక్యంతో పార్టీ విజయం సాధించింది. మిగిలిన మూడు మున్సిపాలిటీలైన ఇంద్రేశం, ఇస్నాపూర్, జిన్నారంలోనూ బీఆర్ఎస్‌కు అత్యధిక వార్డులు దక్కాయి. మున్సిపల్ ఎన్నికల్లో పఠాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన సోదరుడు మధుసూదన్ రెడ్డి చక్రం తిప్పారు. మున్సిపల్ ఎన్నికల ముందు బీఆర్ఎస్‌లో చేరిన మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్యే అనుచరులు కీలక పాత్ర పోషించారు. పార్టీలో చేరకుండానే ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి బీఆర్ఎస్ గెలుపునకు విస్తృతంగా కృషి చేశారు. ఆయన మద్దతుతోనే బీఆర్ఎస్ ఈ ఐదు మున్సిపాలిటీల్లో ఆధిపత్యం సాధించినట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది.

# ఇబ్రహింపట్నంలో ఎగిరిన గులాబీ జెండా

**24 వార్డుల్లో 13 స్థానాలను చేజిక్కుంచుకున్న పార్టీ**

**రంగారెడ్డి,ఫిబ్రవరి13:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో కౌంటింగ్ పూర్తయింది. బీఆర్ఎస్ అభ్యర్థులు ఎక్కువ వార్డులను కైవసం చేసుకోవడంతో ఇక్కడ బిఆర్ఎస్ పాగా వేసింది. మొత్తం 24 వార్డుల్లో బీఆర్ఎస్ 13 స్థానాల్లో విజయం సాధించింది. అధికార కాంగ్రెస్ పార్టీ 8 వార్డులను సొంతం చేసుకోగా.. బీజేపీ అభ్యర్థులు 2 వార్డుల్లో గెలుపొందారు. స్వతంత్ర అభ్యర్థి ఒక వార్డులో విజయం సాధించారు. గెలుపొందిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. 1వ వార్డు : బీజేపీ – ముత్యాల శ్యామల,2వ వార్డు: కాంగ్రెస్ – నీళ్ల భాను బాబు,3వ వార్డు: స్వంతంత్ర అభ్యర్థి – దాసరి మురళీకృష్ణ (90 మెజారిటీ)

4వ వార్డు: బీఆర్ఎస్ – కొండ్రు ప్రవీణ్ కుమార్, 5వ వార్డు: బీఆర్ఎస్ – జెర్కొని మమత రాజు,6వ వార్డు: కాంగ్రెస్ – మహమ్మద్ అమీనా బేగం,7వ వార్డు: బీఆర్ఎస్ – సుదర్శన్ రెడ్డి, 8వ వార్డు: కాంగ్రెస్ – వర్థ్య రాందాస్,9వ వార్డు: కాంగ్రెస్ – దారు రాఘవేంద్రరావు,10వ వార్డు: కాంగ్రెస్ – విజయం దొంతర మోని భార్గవి,11వ వార్డు: బీఆర్ఎస్ – కొండ్రు శ్రీలత,12వ వార్డు: బీఆర్ఎస్ – కొండిగారి త్రిలోక్ కుమార్

13వ వార్డు: కాంగ్రెస్ – ఇందూరి శ్రీనివాస్,14వ వార్డు: కాంగ్రెస్ – ఎదుల్లా విజయలక్ష్మి,15వ వార్డు: బీఆర్ఎస్– క్యామ శంకర్ (100 ఓట్ల మెజారిటీ),16వ వార్డు: బీఆర్ఎస్ – అల్వాల జ్యోతి వెంకటరెడ్డి (343 మెజారిటీ ),17వ వార్డు: బీఆర్ఎస్ – మడుపు లక్ష్మమ్మ,18వ వార్డు: బీజేపీ – సిద్ధం భానుప్రియ 19వ వార్డు: బీఆర్ఎస్ – ఆకుల యాదగిరి,20వ వార్డు: బీఆర్ఎస్ – మంద జయ,21వ వార్డు: బీఆర్ఎస్ – చిలుక బుగ్గ రాములు,22వ వార్డు: కాంగ్రెస్ – కప్పరి స్రవంతి,23వ వార్డు: బీఆర్ఎస్ – నీలం శ్వేతా

24వ వార్డు: బీఆర్ఎస్ – గూడూరు గిరీశ్ గెలుపొందారు.

# చండూరులో హస్తం హవా

**10 వార్డుల్లో 6 గెల్చుకున్న కాంగ్రెస్**

**నల్లగొండ,ఫిబ్రవరి13:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యధిక స్థానాల్లో అధికార పార్టీ హవా కొనసాగింది. చండూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో చండూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మొత్తం 10 వార్డుల్లో కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 3, సీపీఐ ఒక స్థానాన్ని దక్కించుకున్నాయి. 1వ వార్డు: బీఆర్ఎస్ – తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్,2వ వార్డు: కాంగ్రెస్ – బుషిపాక వాసు,3వ వార్డు: బీఆర్ఎస్ – సామ సుజాత యాదవ రెడ్డి,4వ వార్డు: సీపీఐ – జెల్లా ధనమ్మ,5వ వార్డు: బీఆర్ఎస్ – కొండ్రెడ్డి మధు ,6వ వార్డు: కాంగ్రెస్ – కోడి శ్రీనివాసులు,7వ వార్డు: కాంగ్రెస్ – కోడి సుష్మ వెంకన్న, 8వ వార్డు: కాంగ్రెస్ – భూతరాజు దశరథ, 9వ వార్డు: కాంగ్రెస్ – కలిమికొండ జనార్ధన్, 10వ వార్డు: కాంగ్రెస్ – కటకం రమేశ్ గెలుపొందారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com